
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

నల్లగొండ

1

శనివారం అక్టోబర్ 12.2024 www.navatelangana.com

దసరా శుభాకాంక్షలు తెలిపిన శాసనమండలిచైర్మెన్



నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

దసరా పండుగ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రజలకు తెలంగాణ శాసన మండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి శుక్రవారం ప్రకటనలో శుభాకాంక్షలు తెలిపారు. శమిపూజ చేసి జమ్మి ఆకును బంగారంగా భావించి, అలాయ్ బలాయ్ తీసుకోవడం, పెద్దల ఆశీర్వాదం తీసుకోవడం, శుభసూచకంగా భావించే పాలపిట్టను దర్శించుకోవడం ఆనవాయితీగా వస్తోందన్నారు.విజయానికి చిహ్నంగా దసరా పండుగను విజయదశమి పేరుతో పిలుచుకోవడం జరుగుతుందని వివరించారు. దసరా రోజున కుటుంబంలోని సభ్యులందరూ ఒకేచోట చేరి సామూహికంగా సంబురాలు జరుపుకోవడం తెలంగాణ ప్రజల ఐక్యతకు నిదర్శనంగా నిలుస్తుందన్నారు. అందరికీ సుఖసంతోషాలను ప్రసాదించాలని అమ్మవారిని ప్రార్థిస్తున్నట్టు తెలిపారు.

నవరాత్రి ఉత్సవాల్లో మాజీ ఎంపీపీ

నవతెలంగాణ-కొండమల్లేపల్లి



కొండమల్లేపల్లి పట్టణంలోని దుర్గానగర్ కాలనీ ఆంజనేయ స్వామి దేవాలయంలో నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన దుర్గామాత పూజా వేడుకల్లో శుక్రవారం కొండమల్లేపల్లి మాజీ ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డిలు ముఖ్య అతిథిగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ప్రజలు భక్తిశ్రద్ధలతో ప్రశాంతంగా అమ్మవారి వేడుకలను జరుపుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఉట్కూరి వేమన్ రెడ్డి, జెడ్పీటీసి సలహాదారుడు పసునూరి యుగంధర్ రెడ్డి, మాడుగుల యాదగిరి, గంధం సురేష్, శ్రీను పాల్గొన్నారు.

పండుగ పూట..రైతులకు ఊరట

- ఖాతాలో పంట నష్ట పరిహారం జమ
- ఎకరాకు రూ.10వేల చొప్పున విడుదల చేసిన ప్రభుత్వం
- గత నెలలో కురిసిన వర్షాలతో దెబ్బతిన్న పంటలు

నవతెలంగాణ-నల్లగొండకలెక్టరేట్

గతనెల మొదటి వారంలో భారీ వర్షాలకు నల్గొండ జిల్లాలో పంటలు నీట మునిగాయి. వరదల కు పొలాలు, చేలల్లో ఇసుక మేటలు వేసింది.రోజుల తరబడి చేలల్లో నీరు నిల్వ ఉండడంతో పంటలు కుళ్లిపోయాయి.ఈ క్రమంలో పంట నష్టపోయిన రైతులకు పరిహారం ఇస్తామని ప్రభుత్వం ప్రకటించింది. ఈమేరకు సర్వే చేసి నష్టపోయిన పంటల వివరాలు ఇవ్వాలని అధికారులను ఆదేశించింది.వ్యవసాయాధికారులు సర్వే చేసి కలెక్టర్ ద్వారా నివేదిక అందించారు. ఈ నివేదిక ఆధారంగా ఎకరాకు రూ.10వేల చొప్పున పరిహారం డబ్బులను ప్రభుత్వం బతుకమ్మ పండుగవేళ గురువారం విడుదల చేసింది. జిల్లాలో సెప్టెంబర్ 1 నుంచి 7వ తేదీ వరకు కురిసిన వర్షాలకు వరి, పత్తి, ఇతర పంటలు దెబ్బతిన్నాయి.సర్వే చేసిన అధికారులు సెప్టెంబర్ 10న



ప్రభుత్వానికి నివేదిక ఇచ్చారు.ప్రభుత్వ నిబంధనల ప్రకారం 33 శాతానికిపైగా నష్టపోయిన పంటలను వ్యవసాయ శాఖ పరిగణలోకి తీసుకుని సర్వేలో గుర్తించారు. ఇందులో అధికంగా పత్తి, వరి పంటలకు నష్టం జరిగినట్లు తేల్చారు.

నల్లగొండ జిల్లాలోని దామరచర్ల, మాడుగులపల్లి, వేములపల్లి, గుర్రంపోడు, చందంపేట, శాలిగౌరారం, కేతపల్లి, చండూరు, గుండ్లపల్లి, నకిరేకల్ మండలాలలో అత్యధికంగా పంటలు దెబ్బతిన్నాయి. ఈ మండలాలతోపాటు జిల్లా వ్యాప్తంగా మొత్తం 453 మంది రైతులకు సంబంధించి 413.12 ఎకరాలలో పంట నష్టం జరిగింది. 453 మంది బాధిత రైతులకు రూ.41 లక్ష 33 వేల పరిహారం విడుదల చేసింది.

ఉద్యానవన పంటలు...

జిల్లాలోని ఉద్యానవన పంటలకు సంబంధించి 2.36 ఎకరాల పంట నష్టం జరిగినట్లు అధికారులు పేర్కొన్నారు.వీటిలో కూరగాయల పంటలకు ఎక్కువ నష్టం జరిగినట్లు తెలిపారు. జనవరి పంటలకు సంబంధించి కూడా నష్ట పరిహారాన్ని ప్రభుత్వం విడుదల చేసింది.

రైతు ఖాతాలో జమ...

నష్టపరిహారానికి సంబంధించి బిల్లు పాస్ అయిందని, రైతుల ఖాతాలో శుక్రవారం సాయంత్రంలోగా రైతుఖాతాలో జమయ్యే అవకాశం ఉన్నట్లు సంబంధిత శాఖ అధికారులు పేర్కొన్నారు.

గీత కార్మికుల ప్రాణాలకు అభయం.. కాటమయ్య రక్షణ కవచం

- శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి

నవతెలంగాణ-నకిరేకల్



ప్రభుత్వం అందించే కాటమయ్య రక్ష కవచం కల్లుగీత కార్మికుల ప్రాణాలకు అభయం లాంటిదని శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గీతా కార్మికులకు రక్షణకవచం కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో గీతకార్మికుల సంఖ్య రోజుకు తగ్గిపోతుందన్నారు. గీత వృత్తిపై ఆధారపడి జీవనం సాగిస్తున్న కార్మికులకు రక్షణ కల్పించే విధంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం పని చేస్తుందని పేర్కొన్నారు.ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడుతూ నకిరేకల్ నియోజకవర్గంలో మొదటి విడతలో 208 మంది గీత కార్మికులకు కిట్లను పంపిణీ చేసిందన్నారు.ప్రతి గీత కార్మికునికి రక్షణ కవచం కిట్లను పంపిణీ చేసే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు.ఈ కార్యక్రమంలో బీసీ కార్పొరేషన్ మాజీ చైర్మెన్ పూజర్ల శంభయ్య, మున్సిపల్ చైర్‌పర్సన్ చౌగోని రజిత శ్రీనివాస్‌గౌడ్, మున్సిపల్ వైస్‌చైర్‌పర్సన్ మురారిశెట్టి ఉమారాణి కృష్ణమూర్తి, మేనిఫెస్టో కమిటీ సభ్యులు చామల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

చిన్నారులకు బాణాసంచా పంపిణీ

నవతెలంగాణ-చిట్యాల

విజయదశమి పండుగను సంతోషంగా చిట్యాల పట్టణ, మండల ప్రజలు ఆనందంగా జరుపుకోవాలని బీజేపీ నాయకులు కూనూరు సంజయ్‌దాస్ అన్నారు.శుక్రవారం విజయదశమి పండుగ సందర్భంగా వారి నివాసంలో చిన్నపిల్లలకు ఉచితంగా టపాసులు పంపిణీ చేశారు. చిన్నపిల్లల ముఖంలో ఆనందం కళ్ళల్లో కనిపించే సంతోషం నిజమైన పండుగ అన్నారు. ప్రజలు ఆహ్లాదకరమైన వాతావరణంలో కుటుంబసభ్యులతో పండుగ జరుపుకోవాలన్నారు.

14న నాగులచెరువుపై ఉమ్మడి సర్వే

- ఉత్తర్వులు జారీ చేసిన జిల్లా కలెక్టర్

నవతెలంగాణ-మిర్యాలగూడ

దామచర్ల మండలం నాగుల చెరువు విస్తీర్ణంపై 18న లోకాయుక్త కోర్టులో విచారణ ఉన్నందున 14న చెరువుపై ఉమ్మడి సర్వే నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం సబ్ కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. రెవెన్యూ రికార్డు ప్రకారం విస్తీర్ణంలో గుర్తించిన లోకాయుక్త ఆదేశాల మేరకు రామచంద్ర మండలం నాగుల చెరువు ఉమ్మడి సర్వే నిర్వహించాలని ఆదేశించారు. చెరువు ఆక్రమణకు గురైందని సర్వే నిర్వహించాలని గ్రామానికి చెందిన దిరావత్ శీను లోకాయుక్త కు ఫిర్యాదు చేయగా అతని సమక్షంలో ఈ నెల 14న సర్వే నిర్వహించాలని సూచించారు ఈ సర్వేలో నీటూపారుదల శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, అసిస్టెంట్ డైరెక్టర్ సర్వే, తాసిల్దార్ స్థానిక అధికారుల బృందంతో 14 న ఉదయం 8 గంటలకు హాజరై పూర్తి స్థాయిలో విచారించి సాయంత్రం లోగా నివేదిక ఇవ్వాలని సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ ఉత్తర్వులో పేర్కొన్నారు.

కల్లుగీత కార్పొరేషన్‌కు ప్రత్యేక నిధులు కేటాయించాలని వినతి

నవతెలంగాణ-నకిరేకల్



కల్లుగీత కార్పొరేషన్‌కు ప్రత్యేక నిధులు కేటాయించాలని, నీరా కేఫ్‌ను టూరిజం శాఖ నుండి తొలగించి తాడి కార్పొరేషన్‌కు అప్పగించాలని కోరుతూ తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డికి, ఎమ్మెల్యే వేముల వీరేశం లకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా అధ్యక్ష, సహాయ కార్యదర్శి కొండ వెంకన్న, రాచకొండ వెంకట్‌గౌడ్ మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ గీత కార్మికులకు అనేక వాగ్దానాలు చేసిందన్నారు. వెంటనే వాటిని పరిష్కరించాలని కోరారు. ప్రతి గీత కార్మిక సభ్యులందరికీ ద్విచక్ర వాహనాలు ఇవ్వాలని,తాటి, ఈత చెట్లు నరికిన వారిపై కఠిన చర్యలు తీసుకునే విధంగా కొత్త చట్టాలు తీసుకురావాలని కోరారు.వినతిపత్రం అందజేసిన వారిలో జిల్లా గౌరవ అధ్యక్షులు పామనగుండ్ల అచ్చాలు, జిల్లా ఉపాధ్యక్షులు కొప్పుల అంజయ్య మండల అధ్యక్షుడు బుచ్చిరాములు, పొడిచేటి వీరయ్య ఉన్నారు.

కరీంభాషకు టీవీఎస్ బైక్ అందజేసిన ఎమ్మెల్యే వీరేశం

నవతెలంగాన-చిట్యాల



రాష్ట్రంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ నుండి నకిరేకల్ ఎమ్మెల్యే అభ్యర్థిగా వేముల వీరేశం పోటీ చేశారు. చిట్యాల మున్సిపాలిటీ కి చెందిన కరీం భాష తన సొంత టీవీఎస్ ఎక్సెల్ మోటార్ సైకిల్‌పై కాంగ్రెస్ జెండాలు కట్టుకొని వీరేశంను గెలిపించాలని కోరుతూ నియోజకవర్గంలో ప్రతిరోజు ప్రచారం చేశారు. ఇటీవల కరీంబాషా టీవీఎస్ బైక్ పనిచేయడం లేదని ఎమ్మెల్యేకు తెలియగానే శుక్రవారం తన గెలుపు కొరకు కష్టపడ్డ కరీం భాషను పిలిపించుకుని కొత్త టీవీఎస్ మోపెడ్ బైక్‌ను కొనుగోలు చేసి అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీరేశం మాట్లాడుతూ తన గెలుపు కోసం కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు ఎల్లప్పుడు అండగా ఉంటానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, మారగోని ఆంజనేయులు, కాటం వెంకటేశం, జడల చిన్న మల్లయ్య, ఎద్దుల పూరి కృష్ణ, కోసనం అశోక్ ఏర్పుల పరమేష్, వనమా వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్దిదారులకు పట్టాలు పంపిణీ

నవతెలంగాణ-వేములపల్లి

మండలంలోని మొలకపట్నం గ్రామంలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారులకు పట్టాలను శుక్రవారం సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మొట్టమొదటిగా డబల్ బెడ్ రూమ్ ఇండ్ల పట్టాలపంపిణీ మొల్కపట్నం గ్రామంలో జరుగుతుందన్నారు. జిల్లాలో ఉన్న అన్ని డబుల్ బెడ్‌రూమ్ పథకాలు అసంపూర్తిగా ఉండడంతో మొట్టమొదటిగా మండలంలో ప్రారంభించబడ్డదన్నారు. నిర్మాణ సమయంలో ప్రభుత్వం ఐదు లక్షలు మంజూరు చేయగా అదనంగా రూ.1,25,000 మంజూరు చేసిందన్నారు. గ్రామంలో మొత్తం 20 గృహాలకు కోటి 25 లక్షల 80 వేల రూపాయలతో డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణం చేపట్టిందన్నారు. లబ్దిదారులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఇండ్లు లేని వారికి డిసెంబర్ నెలలో ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయిస్తామన్నారు. కాంగ్రెస్ ప్రజా సంక్షేమం కోసం పనిచేస్తుందన్నారు. పది నెలలుగా ప్రజలకు ఏమి చేయాలో ఎలా చేయాలో ఆలోచిస్తుందన్నారు. ప్రజా శ్రేయస్సు కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమన్నారు. గ్రామాల్లో గ్రూపులు లేకుండా ప్రజల కోసం పని చేయాలన్నారు.



ఈ కార్యక్రమంలో తాసిల్దార్ మహమ్మద్ సాదత్, డిటి కోటేశ్వరి, హౌసింగ్ పీడీ రాజకుమార్, మాజీ వైస్ ఎంపీపీ పాదూరి గోవర్ధన శశిధర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ రెమిడాల పరశురాములు, నాయకులు మాలి కాంతరెడ్డి, కృపయ్య, రావు ఎల్లారెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ జడ రాములు యాదవ్, ఆర్ ఐ స్పందన, భూషిరెడ్డి వెంకటరెడ్డి, రవీందర్ రెడ్డి, పాండు, నగేష్, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

మహిళలపై దాడులను అరికట్టడంలో పాలకులు విఫలం

- ఐద్వా జిల్లా సహాయ కార్యదర్శి పాదూరి గోవర్ధన శశిధర్ రెడ్డి

నవతెలంగాణ-వేములపల్లి

మహిళలపై దాడులు అరికట్టడంలో పాలకులు విఫలమయ్యారని ఐద్వా జిల్లా సహాయ కార్యదర్శి పాదూరి గోవర్ధన శశిధర్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని మొలకపట్టణం గ్రామంలో ఐద్వా గ్రామసభను నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆధునిక యుగంలో మహిళలపై వివక్ష చూపటం విడ్డూరమన్నారు. అనంతరం గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా బొమ్మగాని పద్మ, ఉపాధ్యక్షురాలుగా వ ల్లమల్ల రుతమ్మ, కార్యదర్శిగా ఇందిర, సహాయ కార్యదర్శిగా నాగమ్మ, కోశాధికారిగా సావిత్రి, కమిటీ సభ్యులుగా అంజమ్మ, నాగమ్మ సైదమ్మ, జ్యోతి, ఎల్లమ్మ, రామచంద్రమ్మ, కాంతమ్మ, కళమ్మ సులోచనలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

ఎస్సీ వర్గీకరణ రాజ్యాంగ విరుద్ధం

నవతెలంగాణ-నల్గొండకలెక్టరేట్



ఎస్సీ వర్గీకరణ రాజ్యాంగవిరుద్ధమని ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి రాష్ట్ర కోకన్వీనర్ తాళ్లపల్లి రవి అన్నారు.శుక్రవారం జిల్లా కేంద్రంలోని దేవరకొండ రోడ్డులో గల మాల మహానాడు కార్యాలయంలో ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి నల్లగొండ జిల్లా చైర్మెన్ లకుమాల మధుబాబు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ తీర్పును రద్దు చేసే వరకు పోరాటం ఆగదని స్పష్టం చేశారు. ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా ఈ నెల 14 న నల్లగొండ జిల్లా కేంద్రంలోని టీఎన్జీవో భవన్‌లో సమావేశం ఉంటుందన్నారు.సమావేశానికి ఎస్సీ వ్యతిరేక పోరాట సమితి రాష్ట్ర చైర్మెన్ జి.చెన్నయ్య హాజరవుతున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ఎన్నమల్లఅనిల్, సోషల్ మీడియా రాష్ట్ర కన్వీనర్ నాగటి జోసఫ్, ఎస్సీ వ్యతిరేక పోరాట సమితి జిల్లా కో కన్వీనర్లు చింతపల్లిబాలకృష్ణ, నామ చక్రవర్తి, మాల మహానాడు నల్గొండ జిల్లా ప్రచార కార్యదర్శి అన్నిమల్ల ప్రసాద్, అన్నిమల్ల లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

నూతన కమిటీ ఇదే..

ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి నల్గొండ నియోజకవర్గ కన్వీనర్‌గా రొయ్య కిరణ్‌కుమార్, నకిరేకల్ నియోజకవర్గ కన్వీనర్‌గా ముదుసు భిక్షం, మునుగోడు నియోజకవర్గ కన్వీనర్‌గా రెడ్డి మల్లబాబును ఎన్నుకున్నారు.

మహిశాసుర మర్ధిని అవతారంలో అమ్మవారు



నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్

దేవిశరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మిర్యాలగూడ మండలం యాదగిరిపల్లి గ్రామంలో శ్రీ కనకదుర్గ అమ్మవారి దేవాలయంలో శ్రీ కనకదుర్గ అమ్మవారు మహిషాసురమర్దిని అవతారములో భక్తులకు దర్శనమిచ్చింది. శుక్రవారం కావడంతో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ నిర్మాణ కర్త బంటు వెంకటేశ్వర్లు, మాజీ మార్కెట్ చైర్మన్ చింతరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ జొన్నలగడ్డ శ్రీనివాస్ రెడ్డి, డాక్టర్ కన్నెకంటి ఉపేందర్ లు మాట్లాడుతూ గత 24 సంవత్సరాల క్రితం శ్రీ కనకదుర్గ అమ్మవారిని కుడి నిర్మాణం చేసుకొని శ్రీ కనకదుర్గ అమ్మవారిని ప్రతిష్ట చేసుకుని ఆనాటి నుండి ఈనాటి వరకు భక్తి శ్రద్దలతో గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు శ్రీ కనకదుర్గ అమ్మవారిని దర్శనం చేసుకున్నారని అన్నారు. శ్రీ కనకదుర్గ అమ్మవారి దేవాలయంలో శ్రీ చింతరెడ్డి శ్రీనివాస్ రెడ్డి దంపతులను ఆలయ నిర్మాణ కర్త బంటు వెంకటేశ్వర్లు ఘనంగా సన్మానం చేసారు. ఈ కార్యక్రమంలో గుడి అర్చకులు నాగేంద్ర శర్మ సునిత పద్మ, శివ, గడ్డం కోటేశ్వరరావు, కన్నెకంటి రాజేశ్వరి, గీతా, అమిత్ రాహుల్, కన్నేకంటి లలిత , దివ్య, ఈశ్వరమ్మ, సరిత, బంటు దేవి, వరప్రసాద్, శివ, మోహన్, సుజాత, వెంకటమ్మ, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

'సమాచారహక్కు చట్టంపై అవగాహన కల్పించాలి'

మిర్యాలగూడ: సమాచార హక్కు చట్టం 2005 ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని చట్టం గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని సమాచార హక్కు వికాస సమితి మిర్యాలగూడ మండలం అధ్యక్షులు ఎండి అబ్దుల్ కలీమ్ అన్నారు. ఈ మేరకు శుక్రవారం మిర్యాలగూడ సబ్ కలెక్టర్, తహసీల్దార్, ఎంపిడివో, ఏఓ కార్యాలయల్లో వినతి పత్రాలు అందజేసి మాట్లాడారు. అక్టోబర్ 12, 2005న సమాచార హక్కు చట్టం ఆవిర్భవించిందని, ఈ నెల 14 నుంచి 19 వరకు అన్ని ప్రభుత్వ కార్యాలయల ఆధ్వర్యంలో క్విజ్, వ్యాస రచన పోటీలు నిర్వహించి అవగాహన కల్పించాలని సంబంధిత అధికారులను కలీమ్ కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షులు ఎండి సల్మాన్, కోశాధికారి భైరం కృష్ణ, ఉట్లపల్లి గ్రామ అధ్యక్షులు పిన్నం యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

హైమాక్స్ లైట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-దేవరకొండ



దేవరకొండ పట్టణం బాపూజీనగర్‌లో శుక్రవారం నూతనంగా ఏర్పాటు చేసిన హైమాక్స్ లైట్‌ను ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ ప్రారంభించారు. ఎమ్మెల్యేను కాలనీ వాసులు శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు, ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, యువజన విభాగ నాయకులు, పార్టీ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం మండలంలోని ముదిగొండ గ్రామ పరిధిలోని వర్శ తండాలో తుల్జా భవాని మాత విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయిని మాధవరెడ్డి, మారుపాకుల సురేష్ గౌడ్, శ్రీశైలం యాదవ్, నరియా నాయక్ పాల్గొన్నారు.

రామ్‌దాదాను దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే

కొండమల్లేపల్లి : దసరా పండుగను పురస్కరించుకొని గుర్రంపోడు మండల పరిధిలోని కాల్వపల్లి గ్రామ సమీపాన ఉన్నటువంటి రామ్ దాదా ఆలయంలో శుక్రవారం దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రమావాత్ రవీంద్ర కుమార్ నాయక్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు వర్షాలు సమృద్ధిగా కురవాలని రైతుల పాడి పటలు బాగా పండాలని ప్రజలంతా ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని పూజలు నిర్వహించారు. వీరి వెంట బషీర్, తులసి రామ్ నాయక్ ఉన్నారు.

పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

నవతెలంగాణ-వేములపల్లి

గాలివానకు వరి పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలని మాజీ వైస్ ఎంపీపీ పాదూరి గోవర్ధన శశిధర్ రెడ్డి, సీపీఐ(ఎం) మాడుగులపల్లి మండల కార్యదర్శి రొండి శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం మండలంలోని రావువారి గూడెం సమీపంలో గాలివానకి నేల వాలిన వరి పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వేల రూపాయలు పెట్టుబడి పెట్టి సాగు చేసిన వరి పైర్లు కోత దశకు వచ్చే ముందు తుఫాను దాటికి నేలవాలయి అన్నారు. దీంతో 15 నుండి 20 రోజుల్లో కోత దశకు వచ్చిన వరి పైర్లకు తీవ్ర నష్టం వాటిల్లిందన్నారు. అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి నష్టపోయిన రైతులకు 25 వేల రూపాయల చొప్పున నష్టపరిహారం అందివ్వాలి అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం అధ్యక్షుడు ఎల్లయ్య కోడి రెక్క వెంకన్న బిక్షం సుకన్య మాధవి లక్ష్మమ్మ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

లంబాడీలకు మంత్రి పదవి ఇవ్వాలి

- గోడపత్రికను విడుదల చేసిన ధీరావత్ కోట్యానాయక్

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్



లంబాడీలకు మంత్రి పదవి ఇవ్వాలని గిరిజన విద్యార్థి సంఘం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి ధీరావత్ కోట్యానాయక్ అన్నారు. శుక్రవారం పట్టణంలో ఆయన నిరసన ధర్నా గోడపత్రికను విడుదల చేసి మాట్లాడారు. లంబాడీలకు రాష్ట్ర ప్రభుత్వం మంత్రి పదవి ఇవ్వాలని ఈనెల 21న చేపట్టిన సీఎం రేవంత్ రెడ్డి ఇంటి ముందు నిరసన ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన విద్యార్థి సంఘం తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు లావూరి రవీందర్ నాయక్, గిరిజన విద్యార్థి సంఘం జిల్లా నాయకులు వాంకుడోత్ అఖిల్ నాయక్, ఇస్లావత్ అంజినాయక్, మండల నాయకుడు లావూరి రామారావునాయక్ పాల్గొన్నారు.

అమ్మవారి రథయాత్ర ప్రారంభించిన ఎమ్మెల్యే వేముల

నవతెలంగాన-చిట్యాల

చిట్యాల పట్టణంలోని కనకదుర్గ అమ్మవారి దేవాలయంలో దసరా నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శుక్రవారం అమ్మవారి రథయాత్ర కన్నుల పండువగా సాగింది. నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ముందుగా అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి రథయాత్రను జెండా ఊపి ప్రారంభించారు. ఆలయ చైర్మెన్ మారగోని ఆంజనేయులుగౌడ్ ఎమ్మెల్యేను ఈ సందర్భంగా సత్కరించారు. అమ్మవారు శ్రీ మహిషాసురమర్దిని దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారి శోభయాత్ర శోభాయ మానంగా జరిగింది. ఈ కార్యక్రమాలలో మున్సిపల్ చైర్మెన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, దుబ్బాక నర్సింహారెడ్డి, జడల చిన్న మల్లయ్య,ఆలయ అధికారి అంబటి నాగిరెడ్డి, డైరెక్టర్లు బుద్ధ విమల కృష్ణమూర్తి, గంజి వెంకటేశం, వరకాంతం నర్సిరెడ్డి, రుద్రారపు లింగస్వామి, జిట్ట సాయిలు, వనమా నిఖిల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గ ప్రజలకు దసరా శుభాకాంక్షలు

నవతెలంగాణ-పెద్దవూర

శరన్నావరాత్రి ఉత్సవాల సందర్భంగా నియోజకవర్గ ప్రజలకు శ్రీవైష్ణవి కన్ స్ట్రక్షన్స్, బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మెన్ పాండు రంగారెడ్డి శుక్రవారం శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా దుర్గమ్మ తల్లి తొమ్మిది రోజుల పాటు, ఆయా అవతారాలలో భక్తుల్ని అనుగ్రహిస్తుంటారు. ఈ తొమ్మిదిరోజులలో కూడా భక్తితో ప్రజలు పూజలు నిర్వహిస్తున్నారని తెలిపారు. చెడుపై మంచి గెలిచినందుకు గాను ఈరోజు దుర్గ నవరాత్రి ఉత్సవాలను వేడుకగా నిర్వహిస్తారు. అయితే దసరా రోజున ప్రతి ఒక్కరు కూడా ఒకరికి మరోకరు మంచి జరగాలని కోరుకుంటున్నానని తెలిపారు.

ఎస్జీటీ టీచర్లకు సన్మానం

నవతెలంగాణ-మర్రిగూడ



మండలంలోని ఎరగండ్లపల్లి గ్రామానికి చెందిన ఆవంచల దర్శన్, బచ్చనగోని పుష్పలత ఎస్‌జిటి టీచర్ ఉద్యోగం సాధించారు. శుక్రవారం గ్రామానికి చెందిన సామాజిక సేవకర్త, యువజన నాయకులు సంతోష్ యాదవ్ వారిని శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దర్శన్, పుష్పలతను ఆదర్శంగా తీసుకొని గ్రామంలో ఉన్న మిగతా విద్యార్థులు, నిరుద్యోగులు ఉన్నత ఉద్యోగాలు సాధించి తల్లిదండ్రులకు, గ్రామానికి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆకాంక్షించారు.

సంక్షిప్త వార్తలు

దుర్గామాత విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-నకిరేకల్

పట్టణంలోని పద్మశాలి కాలనీలో ప్రతిష్ఠించిన దేవీ నవరాత్రోత్సవాలలో భాగంగా నకిరేకల్ పట్టణంలోని పద్మశాలి కాలనీలో ప్రతిష్ఠించిన దుర్గాదేవి విగ్రహం వద్ద కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు దైద రవీందర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు.అంతకుముందు మండలంలోని తాటికల్ గ్రామ ముదిరాజ్ కుల సంఘం ఆధ్వర్యంలో ఈనెల 16న పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవ ఆహ్వానపత్రికను అందజేసి ఉత్సవాలకు హాజరుకావాలని కోరారు.వారి వెంట కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

మున్సిపల్ చైర్‌పర్సన్‌గా బాధ్యతలు చేపట్టిన చౌగోని రజిత

నవతెలంగాణ-నకిరేకల్



నకిరేకల్ మున్సిపాలిటీ నూతన చైర్‌పర్సన్‌గా శాసన మండలి చైర్మెన్‌గా గుత్తా సుఖేందర్‌రెడ్డి, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం సమక్షంలో శుక్రవారం చౌగోని రజిత శ్రీనివాస్‌గౌడ్ బాధ్యతలు చేపట్టారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడుతూ నకిరేకల్ మున్సిపాలిటీ అభివృద్ధి కోసం తన వంతు సహకారం అందిస్తానన్నారు. ప్రజలకు సేవ చేస్తూ ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్‌పర్సన్ మురారిశెట్టి ఉమారాణి కృష్ణమూర్తి, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

గుర్తు తెలియని మహిళ మృతదేహం లభ్యం



నవతెలంగాణ-చివ్వెంల

మూసీ కాల్వలో గుర్తు తెలియని మహిళ మృతదేహం లభ్యమైన ఘటన సూర్యాపేట మున్సిపాలిటీ పరిధిలోని దురాజ్ పల్లిలో శుక్రవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. దురాజ్ పల్లిలోని మూసీ కాల్వ సుడిగుండం వద్ద ఓ మహిళ మృతదేహం చిక్కుకొని ఉంది. శుక్రవారం మధ్యాహ్నం పశువుల కాపరులు అటు వైపుగా వెళ్తున్న క్రమంలో ఆమె శవాన్ని చూసి స్థానికులకు సమాచారం అందించారు. స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో అక్కడికి చేరుకొని మృతదేహాన్ని బయటికి తీసి పోస్టుమార్టం నిమిత్తం సూర్యాపేట ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి తరలించారు. మహిళ వయస్సు 55 మధ్యలో ఉంటుంది. రెండు కాళ్లకు కడియాలు, చెవులకు దిద్దులు, మాటీలు ఉన్నాయి. రెండు చేతులకు పచ్చ బొట్లు కలవు. ఎడమ చేతిపై ముత్తమ్మ అని పచ్చ బొట్టు ఉంది. పసుపు నైలాన్ రంగు చీర ధరించి ఉందని, నలుపు రంగు జాకెట్ ధరించి జుట్టు ఊడిపోయి ఉంది. ఆనవాళ్లు గుర్తుపట్టిన వాళ్ళు చివ్వెంల మండల పోలీసులకు సమాచారం అందించాలని ఎస్సై వెంకట్ రెడ్డి వెల్లడించారు.

పార్టీ అభివృద్ధికి నిరంతర కృషి

- సీపీఐ(ఎం) మండల కార్యదర్శిగా నాగాటి రాములు



నవతెలంగాణ-చిలుకూరు

సీపీఐ(ఎం) అభివృద్ధికి నిరంతరం పాటుపడతానని నూతనంగా ఎన్నికైన సీపీఐ(ఎం) మండల కార్యదర్శి నాగాటి రాములు అన్నారు. శుక్రవారం మండలంలోని బేతవోలు గ్రామంలో విలేకరులతో మాట్లాడుతూ తనపై నమ్మకంతో రెండవసారి ఏకగ్రీవంగా మండల కార్యదర్శిగా ఎన్నిక చేసినందుకు జిల్లా కమిటీకి మండల కమిటీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. మండల వ్యాప్తంగా అన్ని శాఖ కార్యదర్శిలను మండల కమిటీ సభ్యులను ప్రతి కార్యక్రమంలో అందరికి చేదోడు వాదోడుగా ఉంటూ పార్టీని ముందుకు కొనసాగిస్తానని తెలిపారు. కార్యకర్తలకు ఎల్లప్పుడూ వెన్నంటే ఉంటూ వారి సాధక బాధకాలలో పాలుపంచుకుంటానన్నారు. పార్టీ ఎదుగుదల లక్ష్యంగా పెట్టుకొని అందరి సమన్వయ సహకారాలతో ముందుకు కొనసాగుతానన్నారు.

అంతర్జాతీయ స్థాయిలో విద్యాబోధన

- ఒకే చోట 4వ తరగతి నుండి ఇంటర్ వరకు విద్యాబోధన
- యంగ్ ఇండియా రెసిడెన్సియల్ స్కూల్ శంకుస్థాపనలో
- రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మెన్ సిరిసిల్ల రాజయ్య





నవతెలంగాణ-తిరుమలగిరి

ప్రజా ప్రభుత్వం బడుగు బలహీన వర్గాలకి అంతర్జాతీయ స్థాయి సౌకర్యాలతో విద్యను అందిస్తుందని రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మెన్ సిరిసిల్ల రాజయ్య అన్నారు. శుక్రవారం తిరుమలగిరి మండలం తొండ గ్రామంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్సియల్ స్కూల్ నిర్మాణ పనుల ప్రారంభానికి ముఖ్య అతిథిగా సిరిసిల్ల రాజయ్య, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు, టూరిజం కార్పొరేషన్ చైర్మెన్ పటేల్ రమేష్‌రెడ్డిలతో కలిసి శంకుస్థాపన చేశారు. మందుల సామెల్ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో.. ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ రాజయ్య మాట్లాడుతూ కుల మత భేదాలకు తావు లేకుండా అందరికి ఒకే చోట నాల్గవ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు నాణ్యమైన విద్యను అందించుటకు ప్రభుత్వం నియోజకవర్గానికి ఒక్కటి చొప్పున యంగ్ ఇండియా ఇంటిగ్రెటెడ్ రెసిడెన్షియల్ స్కూల్‌లను ఏర్పాటు చేసిందని అన్నారు. సమాజం అభివృద్ధి కావాలంటే విద్య, వైద్యం అందరికి అందాలని, విద్య తో ఏదైనా సాదించవచ్చన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఏ పథకం ప్రవేశపెట్టినా.. ఎమ్మెల్యే మందుల సామేలు వెంటపడి తుంగతుర్తి నియోజకవర్గానికి తీసుకొస్తారని అన్నారు. యంగ్ ఇండియా ఇంటిగ్రీటెడ్ రెసిడెన్సియల్ పాఠశాలలో విద్యార్థులని చేర్పించి ఈ అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగపర్చుకోవాలన్నారు.

అనంతరం ఎమ్మెల్యే మందుల సామెల్ మాట్లాడుతూ.. తిరుమలగిరి మండలం తొండ రెవిన్యూ పరిధిలోని సర్వే నెంబర్ 98లో 18.33 ఎకరాలలో సుమారుగా రూ.300 కోట్లతో ఇంటిగ్రెటెడ్ పాఠశాల నిర్మాణం చేపట్టాపోతున్నామన్నారు. ఈ నిర్మాణం రోడ్లు, భవనాల శాఖ ఆధ్వర్యంలో జరుగుతుందన్నారు. ఈ పాఠశాలలో 2,560 మంది విద్యార్థులు, 120 మంది ఉపాధ్యాయులు విద్యాబోధన చేస్తారని తెలిపారు. త్వరలో తుంగతుర్తి మండలం వెలుగుపల్లిలో ఇండస్ట్రీయల్ పార్కు ఏర్పాటు చేసి మన యువత అమెరికా వెళ్ళటం కాదు అమెరికా కంపెనీలే తుంగతుర్తికి తీసుకవచ్చి 4వేల మంది యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తానని అన్నారు. తన జీవితంలో ఎన్నటికీ మర్చిపోలేనిది నియోజకవర్గ ప్రజలేనని ఒక సామాన్యుడిని అసెంబ్లీకి పంపారని తెలిపారు. త్వరలో నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇల్లులు నిర్మించాపోతున్నామన్నారు. అలాగే ఎస్ ఆర్ ఎస్ పి కాలువకి 27 కిలోమీటర్లు లైనింగ్ కొరకు 650 కోట్లు మంజూరు చేపించినానని తెలిపారు. నియోజకవర్గం లో 405 కోట్ల రూపాయల రైతు రుణమాఫీ చేయటం జరిగిందని తమ ప్రభుత్వం రైతు ప్రభుత్వమని అన్నారు.

టూరిజం కార్పొరేషన్ చైర్మెన్ పటేల్ రమేష్ రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగాలేకపోయిన పేద వారికి మంచి విద్య ని అందించుట కొరకు నియోజకవర్గానికి ఇంటిగ్రేటెడ్ రెసిడెన్సియల్ పాఠశాల ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్న ముఖ్యమంత్రి గారికి ధన్యవాదములు తెలుపుతూ ఈ పాఠశాలలో అంతర్జాతీయ స్థాయి లో విద్య భోదన చేయటంతో పాటు క్రికెట్, ఫుట్ బాల్ , బాస్కెట్ బాల్ ,టెన్నిస్ కోర్టులు ఏర్పాటు చేస్తూ క్రీడలకు ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తు ఓలంపిక్ లో గోల్డ్ మెడల్ తెచ్చేలాగా తీర్చిదిద్దుతామని తెలిపారు.ప్రతి తరగతి గదిలో డిజిటల్ స్మార్ట్ బోర్డులు, 5 వేల పుస్తకాలతో లైబ్రరీ, 60 కంప్యూటర్లతో ల్యాబ్ ఉంటుందని అన్నారు.

అనంతరం భువనగిరి ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలో యంగ్ ఇండియా ఇంటిగ్రెటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలు ముందుగా 28 నియోజకవర్గాలలో విడుదల చేస్తే అందులో మన తుంగతుర్తి నియోజవర్గం తొండ గ్రామానికి కేటాయించినందుకు ముఖ్యమంత్రికి ధన్యవాదములు తెలుపుతూ పోరాడి తుంగతుర్తి నియోజవర్గాన్నికి పాఠశాలని తీసుకొచ్చిన ఎమ్మెల్యే మందుల సామెల్‌కు అభినందనలు తెలిపారు. నియోజవర్గాన్ని అభివృద్ధిలో ముందు వరసలో ఉంచి నియోజకవర్గ ప్రజల రుణం తీర్చుకుంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫైనాన్స్ కమిషన్ సభ్యులు సుధీర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్, అదనపు కలెక్టర్ బి ఎస్ లత,ఆర్ డి ఓ వేణు మాధవ్, తహసీల్దార్ హరిప్రసాద్ , ఆర్ అండ్ బీ ఈ ఈ సీతరామయ్య, డిఈ పద్మావతి, ఎఈ యుగేందర్, అధికారులు, మండల నాయకులు మున్సిపల్ చైర్మన్ శాగంటి అనసూయ రాములు ఎల్సోజు నరేష్, జిల్లా నాయకులు సుంకరి జనార్ధన్, సంకేపల్లి కొండల్ రెడ్డి, కందుకూరి లక్ష్మయ్య, పేరాల వీరేష్, ధరావత్ జుమ్మిలాల్, కందుకూరి అంబేద్కర్, మరియు ముక్కాల అవిలమల్లు,యెల్లు అశోక్ రెడ్డి, చామకూరి శ్రీనివాస్ మరియు వివిధ మండలాల నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగులు సమయపాలన పాటించాలి

- డీఎంహెచ్ఓ డాక్టర్ కోటాచలం



నవతెలంగాణ-మునగాల

ఉద్యోగులు సమయ పాలన పాటించాలని డీఎంహెచ్ఓ డాక్టర్ కోటాచలం ఆదేశించారు. శుక్రవారం మునగాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆయన ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని హాజరు పట్టికను (రిజిస్టరు)తనిఖీ చేసి విధులకు హాజరు కానటువంటి సిబ్బంది గురించి అడిగి తెలుసుకున్నారు. ఉద్యోగులు సమయపాలన పాటించాలని హెచ్చరించారు. వివిధ రకాల రికార్డుల రిజిస్టర్లను తనిఖీ చేశారు. ప్రజలకు అందుబా టులో ఉండి అవసరమైన చికిత్స ల ను అందించాలని సూచించా రు.సాధారణ కాన్పులను ప్రోత్స హించి అవగాహన కల్పించాలని కోరారు.ఆరోగ్య సిబ్బంది ఎప్పుడు ప్రజలతో మమేకమై ఉండాల ని సూచించారు.వైద్యశాలలో చికిత్స పొందుతున్న వారి గురించి అడిగి తెలుసుకున్నారు.చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా వుంచే విధంగా చర్యలు తీసుకో వాలని ఆదేశించారు. క్రమం తప్పకుండా విధులకు హాజరు కావాల ని విధులకు గైర్హాజరు అయిన సీ నియర్ అసిస్టెంట్ కు షో కాజు నో టీసు జారీ చేశారు.

2.30 క్వింటాళ్ల బెల్లం, 20కేజీల పట్టిక పట్టివేత



నవతెలంగాణ-హుజూర్‌నగర్

ఎక్సైజ్ తనిఖీల్లో.. అక్రమంగా తరలిస్తున్న 2.30 క్వింటాల బెల్లం, 20కేజీల పట్టికను స్వాధీనం చేసుకొని ఆరు ద్విచక్రవాహనాలను సీజ్ చేసినట్టు ఎస్సై దివ్య జగన్మోహన్ రెడ్డి తెలిపారు. శుక్రవారం ఆమె వివరాలను వెల్లడించారు. హుజూర్‌నగర్ ఎక్సైజ్ పరిధిలోని చింతలపాలెం మండలం ఎర్రకుంట తండాకు చెందిన దిరావత్ చంటి తన ద్విచక్ర వాహనంపై 80 కేజీల బెల్లం, 10 కిలోల పట్టిక తీసుకెళ్తుండగా రామాపురం వద్ద పట్టుకొని వాహనం సీజ్ చేసినట్టు తెలిపారు. అదేవిధంగా గుగులోత్ గోపి ద్విచక్ర వాహనంపై 100 కేజీల బెల్లం 10 కేజీల పట్టిక తరలిస్తుండగా గుడ్డి మల్కాపురం వద్ద వాహనం సీజ్ చేశామన్నారు. మఠంపల్లి మండలం దొనబండ తండాకు చెందిన బాణావతి పిట్ల ద్విచక్ర వాహనంపై 8 లీటర్ల సారా తరలిస్తుండగా వాహనం సీజ్ చేశామన్నారు. కాల్వపల్లి తండాకు చెందిన భూక్య తేజ చక్రవాహనంపై 12 లీటర్ల సారా తరలిస్తుండగా వాహనం సీజ్ చేశామని చింతలపాలెం మండలం నక్కగూడెం గ్రామానికి చెందిన రూపావత్ వెంకటేష్ 14 లీటర్ల సారా తరలిస్తుండగా పెద్దవీడు వద్ద గరిడేపల్లి మండలం శీత్ల తండాకు చెందిన గుగులోతు శ్రీను 10 లీటర్ల సారా తరలిస్తుండగా కల్మలచెరువు వద్ద వాహనం సీజ్ చేశామన్నారు. ఈ దాడుల్లో సిబ్బంది రుక్మారెడ్డి నాగయ్య ధనంజయ నాగమణి నాగరాజు రవి బాలు నవీన్ పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

దుర్గామాతా ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి

బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గండూరి ప్రకాశ్



నవతెలంగాణ-సూర్యాపేట

దుర్గామాత ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గండూరి ప్రకాష్ అన్నారు. శుక్రవారం స్థానిక నెహ్రూ నగర్‌లో సిద్దార్థ స్కూల్ సమీపంలో త్రిశూల్ యూత్ వారు నెలకొల్పిన దుర్గామాత విగ్రహం వద్ద మున్సిపల్ కోఆప్షన్ మెంబర్ బత్తుల ఝాన్సీలక్ష్మీ రమేష్ అధ్వర్యంలో అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి మాట్లాడారు. అనంతరం బత్తుల ఝాన్సీలక్ష్మీ రమేష్ కుమారుడు ధనుష్ జన్మదిన సందర్భంగా కేక్ కటింగ్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మోత్కూరి సందీప్, ఎలుగురి రామ్మూర్తి, హరీష్ , కమిటీ సభ్యులు పారెపల్లి అజయ్, నిఖిల్, రాజు, వేణు,లోకేష్, సాయి తేజ, ఆరిఫ్ ఈశ్వర్, మహేష్, ఉమేష్, మాధవ్ పాల్గొన్నారు.

విద్యుద్ఘాతంతో గేదె మృతి

నవతెలంగాణ-మద్దిరాల

విద్యుద్ఘాతంతో గేదె మృతి చెందిన ఘటన మండలంలోని ముకుందాపురం గ్రామంలో శుక్రవారం చోటు చేసుకుంది. బాధిత రైతు పుప్పాల నర్సయ్య తెలిపిన ప్రకారం.. రోజులాగే గేదెను మేతకు తోలుకొని వెళ్లి తన పొలంలో మేపుతున్నాడు. గేదె మేస్తున్న క్రమంలో కరెంటు తీగ తగిలి అక్కడికక్కడే మృతి చెందిందని తెలిపారు. గేదె విలువ సుమారు రూ.70 వేలు ఉంటుందని తెలిపాడు.

ఆలయానికి వెండి కిరిటాలు అందజేత

నవతెలంగాణ-నూతనకల్

శ్రీ పార్వతి సమేత శంభు లింగేశ్వర స్వామి దేవాలయంలోని విగ్రహాలకు వెండి కిరటాలు అందజేయడం అభినందనీయమని ఆలయ కమిటీ చైర్మన్ చురకంటి చంద్రారెడ్డి, ప్రధాన కార్యదర్శి బొడ్డుపల్లి అంజయ్యలు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని శ్రీ పార్వతి సమేత శంభు లింగేశ్వర స్వామి ఆలయంలో వారు మాట్లాడుతూ విఘ్నేశ్వర స్వామి, పార్వతీ దేవి లకు కాపా రవికుమార్ దంపతులు 400 గ్రాముల వెండి కిరటం, బయ్యా రవికుమార్ 400 గ్రాముల వెండి కిరటాన్ని అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో అర్చకులు శ్రీరామ్ శర్మ గారు లక్ష్మీనరసింహ శాస్త్రి తేజు శర్మ ఆలయ కమిటీ ఉపాధ్యక్షులు బత్తిని లక్ష్మయ్య. కోశాధికారి విట్టల్ రెడ్డి. యాసముత్తారెడ్డి యాస శ్రీనివాస్ రెడ్డి. బద్దం వెంకటరెడ్డి పాల్గొన్నారు.

మునగాలలో ప్రభ బండ్ల జాతర



నవతెలంగాణ-మునగాల

మండల కేంద్రంలో కనక దుర్గమ్మ ప్రభల బండ్ల జాతరను ఘనంగా నిర్వహించారు. గురువారం రాత్రి నుంచే అమ్మవారి ఊరే గింపులో ప్రభ బండ్లు బారులు తీరాయి. ఈ సందర్భంగా గ్రామంలోని రైతులు ట్రాక్టర్లకు ప్రభలను ఏర్పాటు చేసి ఊరేగింపులో పాల్గొన్నారు. అమ్మవారి రథం ఇల్లిల్లూ తిప్పారు. సాయంత్రం వెంకటదుర్గ దే వాలయంలోమహిళలు అమ్మవా రిని దర్శించుకొని భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు కాంగ్రెస్ సీనియర్ నాయకులు వుప్ప ల జానికి రెడ్డి,మాజీ ఎంపిటిసి వు ప్పుల రజిత, పలువురు గ్రామం పెద్దలు పాల్గొన్నారు.

పోటీ పరీక్షల్లో ఎక్సైజ్ సిబ్బంది ప్రతిభ

నవతెలంగాణ-హుజూర్‌నగర్





హుజూర్ నగర్ ఎక్సైజ్ స్టేషన్లో కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న జాటోతు సైదులు అసిస్టెంట్ మోటర్ వేహికల్ ఇన్ స్పెక్టర్‌గా ఎంపికయ్యారు. అదేవిధంగా మరో కానిస్టేబుల్ బరిగల నవీన్ ఇటీవల ప్రకటించిన డీఎస్సీ ఫలితాల్లో ఎస్‌జిటిగా ఎంపికయ్యారు. వీరిని తోటి సిబ్బంది మిత్రులు అభినందించారు.

దేవాలయాల కమిటీ నియామకానికి నోటిఫికేషన్ జారీ

నవతెలంగాణ-హుజూర్‌నగర్

పట్టణంలోని పార్వతీ భీమ లింగేశ్వరస్వామి దేవాలయం మరియు లింగగిరి గ్రామంలోని సీతారామచంద్రస్వామి దేవస్థానాలకు ధర్మకర్తల మండలి నియామకానికి నోటిఫికేషన్ జారీ చేసినట్లు ఈవో కొండారెడ్డి తెలియజేశారు. దేవాదాయ ధర్మాదాయ కమిషనర్ ఆర్‌సి నెంబర్ ఎఫ్,4/12848/2024,9 పదవ తేదీ ద్వారా నోటిఫికేషన్ జారీ చేసినట్లు కొండా రెడ్డి తెలిపారు. 20 రోజులలో నల్లగొండ దేవదాయ కమిషనర్ కు దరఖాస్తు చేసుకోవాలని ఆయన తెలియజేశారు.

బతుకమ్మ పండుగ నిర్వహణలో ప్రభుత్వం విఫలం

- బీఆర్ఎస్ ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి



నవతెలంగాణ-సూర్యాపేట

బతుకమ్మ పండుగ నిర్వహణలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైదని మాజీ మంత్రి, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్‌రెడ్డి విమర్శించారు. శుక్రవారం స్థానిక క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మన సంస్కృతి సంప్రదాయాలపై కాంగ్రెస్ విషంకక్కుతుందన్నారు. సద్దుల బతుకమ్మ ఏర్పాట్లలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. మహిళలు ఇష్టపడే బతుకమ్మ పాటలు అంటేనే రేవంత్ రెడ్డి ఒంట్లో వణుకు పుడుతుందని ఎద్దేవా చేశారు. అందుకే రాష్ట్రంలో ఏ మారుమూల ప్రాంతాల్లో కూడా సౌండ్ సిస్టం లేకుండా మహిళలు ఉత్సాహంగా పండుగ చేసుకోకుండా చేసాడని విమర్శించారు. బతుకమ్మ వేడుకల్లో సౌండ్ సిస్టం లేకుండా చేసి మహిళల మనోభావాలు దెబ్బతినేలా రేవంత్‌రెడ్డి చేశాడని ఆవేదన వ్యక్తంచేశారు. రాష్ట్రంలో అసలు ఏంజరుగుతుందో అర్థం కాని పరిస్థితి నెలకొందన్నారు. రాచరిక కాలంలో కూడా మంచి పేరు తెచ్చుకోవాలని ఎవరైనా ప్రయత్నిస్తారని కానీ ప్రజలను ఇబ్బందులకు గురిచేసే రేవంత్ రెడ్డిని ప్రజలు విశ్వసించరని పేర్కొన్నారు. కేసీఆర్‌కి ఎప్పుడు ఎలా ప్రజల్లోకి రావాలో తెలుసు అన్నారు. వరదలు వచ్చినప్పుడు బి.ఆర్.యస్ మొత్తం కదిలి వచ్చి బాధితులకు బాసటగా నిలిచిందని తెలిపారు. మహిళలు స్వచ్ఛదంగా ముందుకొచ్చి రాష్ట్రం కలతప్పిందని కేసీఆర్ రావాలని కోరుకుంటున్నారని పేర్కొన్నారు. ప్రతి ఏటా ప్రత్యేక నిధులు కేటాయించి ఎంత సంబురంగా జరుపుకున్నామని ఆయన గుర్తు చేసుకున్నారు. కోట్లాడి ప్రత్యేక రాష్ట్రాన్నే సాధించుకునోళ్లం మన సంప్రదాయాలను కాపాడుకోలేమా అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిపై పోరాడతం అన్నారు. కేసీఆర్, కేటీఆర్ సారథ్యంలో మరో ఉద్యమం తప్పదని చెప్పారు. తప్పు ఒప్పుకుని తెలంగాణ అడపడుచులకు రేవంత్ రెడ్డి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ, వైస్ చైర్మన్ పుట్ట కిషోర్, నాయకులు ఉప్పల ఆనంద్, నెమ్మది భిక్షం, కౌన్సిలర్ తాహెర్ తదితరులు పాల్గొన్నారు.

18న 'హలో గీతన్న.. చలో హైదరాబాద్'

- 67వ వార్షికోత్సవాన్ని జయప్రదం చేయండి
- కల్లు గీత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మడ్డి అంజిబాబు



నవతెలంగాణ-గరిడేపల్లి

కల్లుగీత కార్మిక సంఘం 67వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని ఈ నెల 18న హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించనున్న హలో గీతన్న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కల్లు గీత కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా కార్యదర్శి మడ్డి అంజిబాబు పిలుపునిచ్చారు. శుక్రవారం మండలంలోని కీతవారిగూడెం గ్రామంలో కరపత్రం విడుదల చేసి ఆయన మాట్లాడారు. గీత కార్మిక సంఘం 67 ఏళ్ల ప్రయాణంలో సాధించిన విజయాలను తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక ఈ పది సంవత్సరాలు కాలంలో సంఘం చేసిన కార్యక్రమాలను యాది చేరుకొని భవిష్యత్తు తరాలకు బాటలు వేసేందుకు ఈ ఉత్సవాలు నిర్వహిస్తున్నామని, ఈ కార్యక్రానికి ముఖ్య అతిథులుగా బీసీ సంక్షేమ శాఖ మంత్రి, ఎక్సైజ్ శాఖ మంత్రి, బీసీ కార్పొరేషన్ చైర్మెన్‌లు హాజరవుతున్నట్టు పేర్కొన్నారు. ఉమ్మడి తెలుగు రాష్ట్రంలో 1957 సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్ కల్లు గీత కార్మిక సంఘం గార్లలో ఆవిర్భవించింది. దొరలు, భూస్వాములను ఎదిరించి హర్రాజ్ మామూలు రద్దు చేయించుకుని సొసైటీలను ఏర్పాటు చేసుకున్నట్టు తెలిపారు. బొమ్మగాని ధర్మాభిక్షం ఎస్ఆర్ దాట్ల దేశిని చిన్న మల్లయ్య తొట్ల మల్సూర్ బైరు మల్లయ్య పెరుమాళ్ళ జగనాదం బోలగాని పుల్లయ్య లాంటి ఎందరో అమరవీరుల స్ఫూర్తితో కల్లుగీత కార్మిక సంఘం మొక్కవోని దీక్షతో పనిచేస్తుందన్నారు. పెన్షన్, ఎక్స్ గ్రేషియా పెంపు 560 జీవో, నీరా కేఫ్ ప్రమాదలకు గురి అయిన వారికి కార్పొరేషన్ నుండి ఆర్థిక సహకారం కాటమయ్య రక్షణ కవచం లాంటివి సాధించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు తుమ్మల సైదయ్య కల్లు గీత కార్మిక మండల కార్యదర్శి బొలేపల్లి శ్రీనివాస్ గీత కార్మిక సంఘం నాయకులు నర్సింగ్ వెంకటేశ్వర్లు దొంతగాని లక్ష్మయ్య తుమ్మల లక్ష్మమ్మ పాల్గొన్నారు.

ప్రశాంత వాతావరణంలో పండుగ జరుపుకోవాలి

- ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు: సీఐ శ్రీను నాయక్



నవతెలంగాణ-తుంగతుర్తి

దసరా పండుగను ప్రజలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని, శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తుంగతుర్తి సీఐ శ్రీను నాయక్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సర్కిల్ పరిధిలోని అన్ని గ్రామాల్లో శనివారం జరగబోయే దసరా వేడుకల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలకు దేశ విదేశాల్లో మంచి ఆదరణ ఉందని తెలిపారు.ఈ సందర్భంగా సర్కిల్ ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు.యువకులు గంజాయి డ్రగ్స్ లాంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, మండలంలో ఎక్కడైనా గుర్తుతెలియని వ్యక్తులు, అనుమానాస్పదంగా తిరుగుతున్నట్లయితే తమకు సమాచారం ఇవ్వాలని కోరారు.ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరిగినా వాటికి కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని,కేసులు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. దుర్గా నవరాత్రులకు సంబంధించి నిమజ్జనం రోజు డీజే లకు అనుమతి లేదని,కావున డీజే లను ఊరేగింపులో ఉపయోగించినట్లయితే,నిర్వాహకుల పైన,డీజే ఓనర్లపై కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. ప్రజలందరూ శాంతియుత వాతావరణంలో,కుల మతాలకు అతీతంగా ఐక్యమత్యంతో విజయదశమి వేడుకలు జరుపుకోవాలని, ఎలాంటి గొడవలకు తావివ్వకుండా కలిసికట్టుగా ఉండాలని సూచించారు. అదేవిధంగా విజయదశమిని విజయవంతంగా పూర్తి చేయడానికి ప్రతి ఒక్కరూ తమకు సహకరించాలని కోరారు.

సీపీఐ(ఎం) మండల కార్యదర్శిగా గోపాల్ రెడ్డి

నవతెలంగాణ-మోతె

మండలంలోని రావి పహాడ్ గ్రామంలో ఇటీవల జరిగిన సీపీఐ(ఎం) మండల 8వ మహాసభలో పార్టీ మండల కార్యదర్శిగా రెండవసారి ములుకూరి గోపాల్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. వీరితోపాటు పార్టీ మండల కమిటీ సభ్యులుగా చర్లపల్లి మల్లయ్య, దోస పాటి శ్రీనివాస్(మోతె), కిన్నెర పోతయ్య బూడిద లింగయ్య (రాఘవాపురం) బానోతు లచ్చిరాం (బిక్య నాయక్ తండ)కాంపాటి శ్రీను, పిడమర్తి అశోక్(సిరికొండ), సోమ గాని మల్లయ్య (రావి పహాడ్), కక్కిరేణి సత్యనారాయణ, కొండ భాస్కర్, రెడ్డి మల్ల ఇందిర(బుర్కా చర్ల), గుగులోత్ కృష్ణ నాయక్ (గోల్ తండ) షేక్ జహీనాభి (మామిళ్ళగూడెం), నాగం మల్లయ్య (విబలాపురం), ఆహ్వానితులు గాజంపాల స్వరాజ్యం, (సిరికొండ)గుంట గాని ఏసు (మోతె), కోడి లింగయ్య, (రావి పహాడ్) గడ్డం మల్లయ్య (అన్నారి గూడెం)లను ఎన్నుకున్నారని తెలిపారు.

డీఏలను వెంటనే విడుదల చేయాలి

- సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయుల సంఘం రాష్ట్ర కార్యదర్శి మున్నూరు నాగన్న

నవతెలంగాణ-మద్దిరాల

పెండింగ్‌లో ఉన్న డీఏలను తక్షణమే విడుదల చెయ్యాలని సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయుల సంఘం రాష్ట్ర కార్యదర్శి మూన్నూరు నాగన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పెరుగుతున్న నిత్యావసర ధరలకు అనుగుణంగా ఉద్యోగి యొక్క జీతానికి ప్రతి ఆరు నెలలకు ఒకసారి ఒక డీఏ ఇవ్వడం జరుగుతుంది. కానీ గత రెండు సంవత్సరాలుగా ప్రభుత్వాలు ఉద్యోగులకు రావాల్సిన డీఏ లను ఇవ్వకుండా తాత్సారం చేస్తుందని అన్నారు. ప్రభుత్వ పథకాలను అమలు చేయడంలో అనునిత్యం పనిచేస్తున్నటువంటి ఉపాధ్యాయ ఉద్యోగులను విస్మరించడం ప్రభుత్వాలకి తగదన్నారు. వెంటనే ప్రభుత్వం నాలుగు డీఏలను విడుదల చేసి, పిఆర్సిని అమలు చేయాలన్నారు. ఎన్నికల హామీ అయినటువంటి సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి అని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు పోలిశెట్టి ఉపేందర్, జిల్లా అధ్యక్షులు గుండ రాజశేఖర్, ప్రధాన కార్యదర్శి కొండ రామాంజనేయులు, రామకృష్ణ ,మహేష్, మధు కుమార్, సుధాకర్ కోటయ్య ,సైదులు తదితరులు పాల్గొన్నారు.

విజయదశమి పండుగకు అన్ని ఏర్పాట్లు పూర్తి

- మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్



నవతెలంగాణ-సూర్యాపేట

విజయదశమి పండుగ సందర్భంగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ తెలిపారు. శుక్రవారం స్థానిక జమ్మిగడ్డలోని జిల్లా పరిషత్ కార్యాలయంలో జరుగుతున్న పనులను ఆయన పరిశీలించి మాట్లాడారు. ప్రతి సంవత్సరం విజయదశమి రోజు జమ్మి పూజ ఏర్పాట్లలో భాగంగా జమ్మిగడ్డ జిల్లా పరిషత్ కార్యాలయ ఆవరణలో ప్రజల సౌకర్యార్థము లైటింగ్, స్టోన్ డస్ట్ పోసి జమ్మి పూజ జరుగు ప్రాంతము చదును చేయడమే కాకుండా త్రాగు నీరు, భారీ కేడింగ్, స్టేజ్ ఏర్పాటు చేయడం జరిగిందని వివరించారు. సంతోషి మాత దేవస్థానము వారి ఆధ్వరంలో ఏర్పాటు చేసే దేవతా మూర్తుల స్టేజి ఏర్పాటు కు అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. పట్టణ ప్రజలు ప్రశాంత వాతావరణంలో విజయదశమి పండుగను జరుపుకోవాలని కోరారు. ఈ సందర్భంగా పట్టణ ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ డీ.ఇ సత్యారావు, సానిటరీ ఇన్స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్, జూనియర్ అసిస్టెంట్లు ఎం.డి. గౌసుద్దీన్, ఎస్.ఎస్.ఆర్.ప్రసాద్, సంతోషిమాత దేవాలయం ప్రధాన కార్యదర్శి బ్రాహ్మండ్ల పల్లి మురళీధర్ కమిటీ సభ్యులు గోపారపు రాజు, దేవాలయ మేనేజర్ బచ్చు పురుషోత్తం పాల్గొన్నారు.



యూటీఎఫ్ ఉద్యమ నేత నారాయణ వర్ధంతి

నవతెలంగాణ-సూర్యాపేట

తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో యూటీఎఫ్ ఉద్యమ నేత నాగటి నారాయణ తృతీయ వర్ధంతిని శుక్రవారం స్థానిక కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సిహెచ్ రాములు హాజరై చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడిగా ప్రధాన కార్యదర్శిగా నారాయణ బాధ్యతలు నిర్వహించారని పేర్కొన్నారు. వారి పీరియడ్లో అప్రెంటిస్ రద్దు కోసం, స్పెషల్ విద్యా వాలంటీర్ల రెగ్యులరైజేషన్ కోసం అనేక ఉద్యమాలు పోరాటాలు చేసి సాధించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఎన్ సోమయ్య, రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ జే యాకయ్య, జిల్లా కోశాధికారి జి వెంకటయ్య, జిల్లా కార్యదర్శి బి ఆడం, సిహెచ్ రమేష్, డీ లాలు, ఆర్ శ్రీను, బి ఆనంద్, కే సీనయ్య, ఏ సీనయ్య, పి కరుణాకర్ రెడ్డి, పి అభినవ్ ,డి బిక్షం, ఎం వంశీ ,ఎన్ సైదా, ఉదయ భాస్కర్ పాల్గొన్నారు.

'లక్ష్మమ్మ మరణం బాధాకరం'

నవతెలంగాణ-పెన్‌పహాడ్

లక్ష్మమ్మ మరణం బాధాకరమని కాంగ్రెస్ మండల అధ్యక్షులు తూముల సురేష్ రావు అన్నారు. మండల పరిధిలోని నాగులపాటి అన్నారం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కలంచెర్వు సౌదయ్య తల్లి కలంచెర్వు లక్ష్మమ్మ మరణించగా ఆమె మృతదేహానికి శుక్రవారం నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లక్ష్మమ్మ మరణం కుటుంబానికి తీరని లోటని వారన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు బొమ్మకంటి కృష్ణ, చెరుకు ఉపేందర్, శ్రీనివాస్, సైదులు పాల్గొన్నారు.

జైనిమల్లయ్యగుప్తా పేరుతో అల్మరా బహూకరణ

నవతెలంగాణ-భువనగిరి

వాసవి క్లబ్ యాదాద్రి భువనగిరి ఆధ్వర్యంలో స్థానిక భాగాయత్ హై స్కూల్ నందు తెలంగాణ రైతాంగ స్వాతంత్ర్య సమరయోధులు జైని మల్లయ్యగుప్తా జన్మదినం సందర్భంగా వారి కుటుంబ సభ్యులు జైని మధుసూదన్ అల్మరా బహూకరించారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ అధ్యక్షులు జీడిగాం లక్ష్మయ్య, సెక్రెటరీ సుగ్గుల చంద్రశేఖర్, ట్రెజరర్ సోమ బనారస్, రీజియన్ చైర్మన్ మంచాల్లప్రభాకర్,



జైనిమల్లయ్య కుటుంబ సభ్యులు జైని రవీందర్, జైని మధుసూదన్, హైస్కూల్ హెడ్మాస్టర్ సత్యనారాయణరెడ్డి, క్లబ్ చార్టెడ్ ప్రెసిడెంట్ పోకల సోమన్న,తాటిపల్లి రవీందర్,పద్మాల ప్రభాకర్,ఆర్ఈఎస్ బల్లి సోమశేఖర్,రిటైర్డ్ తహసీల్దార్ మోహన్‌రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

3

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

యాదాద్రి భువనగిరి

శనివారం | అక్టోబర్ 12, 2024 | www.navatelangana.com

దుర్గామాతా ప్రత్యేక పూజలలో ప్రభుత్వ విప్

నవతెలంగాణ-ఆలేరుటౌన్

విజయదశమి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మండల కేంద్రంలోని భరత్‌నగర్‌లో నెలకొల్పిన దుర్గామాత మండపంలో, పటేల్ గూడెం గ్రామంలో నెలకొల్పిన దుర్గామాత మండపంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ,ఆలేర ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేకపూజలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలు, ప్రజలు అధికసంఖ్యలో పాల్గొన్నారు.



ఆరెగూడెం గ్రామానికి రేషన్ డీలర్‌ను నియమించాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి మల్లేశం

నవతెలంగాణ-మోటకొండూర్

మండలంలోని ఆరెగూడెం గ్రామపంచాయతీకి రేషన్‌షాపును ఏర్పాటు చేయడం జరిగింది కానీ స్వతంత్రంగా గ్రామానికి చెందిన రేషన్ డీలర్‌ను నియమించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి మల్లేశం కోరారు.శుక్రవారం కొల్లూరు నాగరాజు అధ్యక్షతన ఆరెగూడెంలో సీపీఐ(ఎం) గ్రామ శాఖ ఎనిమిదవ మహాసభ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మండలకార్యదర్శి బొలగాని జయరాములుతో కలిసి మాట్లాడారు. పరిపాలన సౌలభ్యం కోసం నూతనంగా గ్రామపంచాయతీలు ఏర్పాటు చేయడం సంతోషకరమని, కానీ గ్రామ మౌలిక వసతులను గ్రామ ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా ప్రభుత్వ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామానికి గతంలో రేషన్ షాపు లేకుండా ఉన్న సమయంలో ప్రభుత్వం దృష్టికి పార్టీగా తీసుకెళ్లామన్నారు.గ్రామంలో రేషన్ షాపు ఏర్పాటు చేశారు కానీ రేషన్ డీలర్ మాత్రం స్థానికేతరుడు అవడం వల్ల గ్రామస్తులు ఇబ్బందులు



పడుతున్నారన్నారు.గ్రామానికి చెందిన వ్యక్తికే రేషన్ డీలర్ గా నియమించాలని కోరారు. గ్రామంలో మురుగునీటి కాలువల ప్రవాహము వీధులలో ఇండ్ల ముందుకి వచ్చిన సందర్భంలో గ్రామ ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారని గ్రామంలో అండర్ డ్రయినేజీ మోరీలను నిర్మించాలని కోరారు.సీసీరోడ్లు వేయాలని డిమాండ్ చేశారు.గత ప్రభుత్వం పదేండ్ల కాలంలో రేషన్ కార్డులు ఇవ్వకుండా అందులో చిన్న పిల్లల పేర్లు నమోదు చేయకుండా మోసం చేసిందని విమర్శించారు. ప్రస్తుతం అధికారంలోకి వచ్చినా కాంగ్రెస్ ప్రభుత్వం నూతన రేషన్ కార్డులు జారీ చేయాలని 57 ఏండ్లు నిండిన పెన్షన్ లేని వారికి పెన్షన్ అందించాలని,ఉపాధి కూలీలకు జాబ్‌కార్డులు అందించాలని కోరారు.మహిళలకు మహాలక్ష్మి పథకం అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ శాఖ మహాసభలో నూతన శాఖ కార్యదర్శిగా కొల్లూరి రమేష్‌ను,సహాయ కార్యదర్శిగా కొల్లూరు నాగరాజును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ మహాసభలో ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి ఈర్ల ముత్యాలు,సీపీఐ(ఎం) మండల కార్యదర్శివర్గ సభ్యులు కొల్లూరు ఆంజనేయులు, మండలకమిటీ సభ్యులు కొల్లూరి సుధాకర్, కొల్లూరి సరిత, సభ్యులు కొల్లూరి నగేష్, కొల్లూరి వరప్రసాద్, కొల్లూరి శ్రీహరి, కొల్లూరి నాగరాజు,కొల్లూరి మల్లేషా తదితరులు పాల్గొన్నారు.



వాటర్ క్యాన్ల పంపిణీ

- ఫిషరీస్ మెన్ జిల్లా చైర్మెన్ సామల ధర్మరాజు

నవతెలంగాణ-భువనగిరి

భువనగిరి పట్టణంలోని స్థానిక 2 వార్డులో కాంగ్రెస్ నాయకులు ఫిషర్స్‌మెన్ చైర్మెన్ సామల ధర్మరాజుగచ్చుబాయి, యోసఫ్‌నగర్ రామ్ నగర్‌లో ప్రతిఇంటికి వాటర్‌క్యాన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహి ంచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వార్డులోని సమస్యల గురించి తెలుసుకున్నారు. సమస్యను వెంటనే భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డికి వివరించి అన్ని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. వార్డులో వాటర్‌ప్లాంట్ ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎర్రఆంజనేయులు,ఇండ్ల నర్సింహ, శాగంటి జహంగీర్, రాంచందర్, అంజయ్య, రాములు, ఎండీ ముటీన్,శ్రీనాథ్, లతీఫ్,నగేష్, సామల విజయ్ కుమార్,కార్తీక్, అజయ్, మధు, పోస సత్యనారాయణ, సాగర్ పాల్గొన్నారు.



చౌటుప్పల్‌లో వాహనాల రద్దీ

నవతెలంగాణ-చౌటుప్పల్

దసరా పండుగను పురస్కరించుకుని వివిధ ప్రాంతాల వారు హైదరాబాద్ నుండి సొంతగ్రామాలకు బయల్దేరారు. దీంతో శుక్రవారం చౌటుప్పల్ పట్టణంలో 65వ జాతీయ రహదారిపై వేల కొద్ది వాహనాలు వెళ్లడంతో రద్దీగా మారింది.పోలీసులు ట్రాఫిక్ జామ్‌ను నియంత్రించేందుకు తగు చర్యలు తీసుకుంటున్నారు.



ఎన్నికల హామీలు అమలు చేయాలి

- సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు జి. శ్రీనివాసచారి

నవతెలంగాణ-సంస్థాన్ నారాయణపురం

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు జి.శ్రీనివాసచారి కోరారు. శుక్రవారం మండలంలోని వావిళ్ళపల్లి గ్రామంలో కోల పుల్లయ్య అధ్యక్షతన నిర్వహించిన ఆ పార్టీ 13వ శాఖ మహాసభలో ఆయన మాట్లాడారు.కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఎన్నికలకు ముందు చదువుకున్న నిరుద్యోగులు అందరికీ ఇంటికి ఒక ఉద్యోగం ఇస్తానని హామీ ఇచ్చిందన్నారు.రైతాంగ, పేదల సమస్యలు పట్టించుకోకుండా పెట్టుబడి దారులకు అనుకూలంగా పాలన చేస్తుందన్నారు. నిత్యావసర వస్తువుల ధరలు పెంచి పేద ప్రజలపై అనేక భారాలు మోపుతుందన్నారు.రాష్ట్రంలో ఆరు గ్యారెంటీల అమలు పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అమలుపర్చడంలో విఫలమైందన్నారు. రైతులందరికీ రుణమాఫీ కాలేదన్నారు. మహిళలకు మహాలక్ష్మి కింద ప్రతినెలా రూ. 2500 ఇస్తానని చెప్పి ఇవ్వడం లేదన్నారు.కొత్తగా రేషన్ కార్డులు,వృద్ధులకు,వికలాంగులు పెన్షన్స్ ఇవ్వలేదన్నారు.అర్హులైన పేదలకు ఇండ్లు, స్థలాలు మంజూరు చేయాలని కోరారు. వాయిలపెల్లి నూతన గ్రామ శాఖ కార్యదర్శిగా కుక్కల అంజయ్య,సహకార దర్శిగా చింతకాయల లింగస్వామి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ కార్యక్రమంలో



సీపీఐ(ఎం) మండలకార్యదర్శి వర్గ సభ్యులు చింతకాయల నర్సింహ, శాఖ కార్యదర్శి కుక్కలు అంజయ్యకోల పుల్లయ్య,చింతకాయల లింగస్వామి, పొదిలి నర్సింహ; గుంటోజు.బ్రహ్మాచారి, చింతకాయల చిన్ననర్సింహ,పర్సనబోయిన అంజయ్య, ఎంపల్ల మారయ్య,జనుకుల మహేష్,చింతకాయల సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.



ప్రశాంత్ కుటుంబానికి రూ.4 లక్షల ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి

భువనగిరి బీసీ వెల్ఫేర్ హాస్టల్లో అకస్మాత్తుగా మరణించిన జిబ్లక్‌పల్లి గ్రామానికి చెందిన.చిన్న లచ్చి ప్రశాంత్ వారి కుటుంబసభ్యులు చిన్న లచ్చిమహేష్ పారిజాతకు శుక్రవారం.భువనగిరి శాసనసభ్యులు ఆదేశానుసారం కాంగ్రెస్ మండలఅధ్యక్షులు పాకమల్లేష్‌యాదవ్, డీసీసీ ఉపాధ్యక్షులు సామ మధుసూదన్‌రెడ్డి ఎమ్మెల్యే సొంత నిధులనుండి రూ.4 లక్షలను కుటుంబసభ్యులకు అందజేశారు.ఆ కుటుంబంలో ఒకరికి ప్రయివేట్ సంస్థలో ఉద్యోగం కల్పిస్తామని మాట ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల ఉపాధ్యక్షులు కాసుల అంజయ్య, చింతల శ్రీశైలం, మండల ప్రధాన కార్యదర్శి తోట శ్రీనివాస్ పాల్గొన్నారు.

దసరా ఉత్సవాలకు ముస్తాబు

నవతెలంగాణ-భువనగిరి

దసరా పండుగ భారతదేశంలో అతి ముఖ్యమైన పండుగ ఆశ్వయుజ శుద్ధ పాండెమి నుండి అశ్వయుజ నవీన్ వరకు తొమ్మిది రోజులు దేవీ నవరాత్రులు పదవ రోజు విజయదశమిగా కలిసి దసరా అంటారు. ఈరోజు నాడు సాయంత్రం సమూహాలతో గ్రామాల శివారు ప్రాంతంలో కెళ్ళి పాలపిట్టను చూసి జమ్మి తెచ్చుకుంటారు.జమ్మిని బంగారంతో సమానంగా చూస్తూ అవి అందిపుచ్చుకుంటూ అలాగే బలాయి తీసుకుంటారు తెలంగాణలో పెద్ద ఎత్తున నిర్వహించే పండుగ గ్రామాలలో ఇప్పటికీ మేక గొర్రె పొడవులను బలులు ఇచ్చే సంస్కృతి ఉంది. గతంలో మార్చిలో లెక్కలు కాకుండా దసరా నుండే కొత్త వ్యాపారాలు శ్రీకారం చుట్టేవారు. మద్యం షాపులకు వేలం పాటలు పాడి ఈరోజే ప్రారంభించే వారు. కొన్ని గ్రామాలలో జాతీయ జెండాను ఆవిష్కరిస్తారు. ఇది ముఖ్యముగా శక్తి ఆరాధనకు ప్రాధాన్యత ఇచ్చే పండుగ. ఈ పండుగను నవరాత్రి, శరన్నవరాత్రి అని అంటారు. శరదృతువు ఆరంభంలో వచ్చే పండుగ కనుక ఈ పేరు వచ్చింది. ఆలయాలలో



అమ్మవారికి ఒక్కోరోజు ఒక్కో అలంకారం చేస్తారు. తెలుగు వారు దసరాని పది రోజులు జరుపుకుంటారు. ముందు నవరాత్రులు దుర్గ పూజ ఉంటుంది. తెలంగాణాలో ఈ తొమ్మిది రోజులు అమావాస్య నుంచి నవమి వరకు బతుకమ్మ ఆడుతారు. తెలంగాణా పల్లెల్లో ప్రతి అమావాస్యకి స్త్రీలు పట్టు పీతాంబరాలు ధరించడం ఆనవాయితీ. విజయదశమి రోజున పురణా చరిత్ర ప్రకారం రాముడు రావణుని పై గెలిచిన సందర్భమే కాక పాండవులు వనవాసం వెళ్తూ జమ్మి చెట్టు పై తమ ఆయుధాలను తిరిగి తీసిన రోజు. ఈ సందర్భమున ఫ్యాక్టరీలలో, షాపులలో ఆయుధ పూజా నిర్వహిస్తారు. గ్రామాలలో పట్టణాల్లో వివిధ కూడళ్ల వద్ద జమ్మిచెట్ల మొక్కలు నాటి జమ్మి ఆకుల పూజా చేయడం రివాజు రెడీమేడ్‌కే గిరాకీ. గతంలో బట్టల షాపులకు అత్యధికంగా గిరాకీ ఉండేది ప్రస్తుతం యువత రెడీమేడ్‌కే ఆసక్తి చెబుతున్నారు.బట్టలు తీసుకొని కుట్టించడానికి సరైన సమయం దొరకకపోవడం వివిధ డిజైన్లు లభించక పోవడంతో, ఆధునికత వైపు మరలుతున్నారు. రెడీమేడ్ షాపులు కిటకిటలాడుతున్నాయి.

తెలంగాణ ఉద్యమపురం మైనార్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షునిగా షేక్‌చాంద్

నవతెలంగాణ-రామన్నపేట

తెలంగాణ రాష్ట్ర తెలంగాణ ఉద్యమఫోరం మైనార్టీ సెల్ రాష్ట్ర కన్వీనర్‌గా రామన్నపేట పట్టణానికి చెందిన మలిదశ ఉద్యమ నాయకులు షేక్‌చాంద్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ మేరకు శుక్రవారం నియామక పత్రాన్ని తెలంగాణ ఉద్యమఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ షేక్‌చాంద్ మాట్లా డుతూ 2001 మలిదశ ఉద్యమంలో పలు సంఘాలతో మమేకమై తీవ్ర స్థాయిలో ఉద్యమించామన్నారు. ఉద్యమ నేపథ్యంలో అనేక ఆటుపోట్లు ఎదుర్కొన్నామన్నారు.



తెలంగాణ ఉద్యమకారులను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం ఎందుకు సాగాలని కోరారు. ఈ సందర్భంగా రాష్ట్ర, జిల్లా, మండల, స్థానిక ఉద్యమకారులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

ఆధ్యాత్మికతతో మానసిక ప్రశాంతత

నవతెలంగాణ-రామన్నపేట

ఆధ్యాత్మికతతో మానసికోల్లాసం, నూతన ఉత్తేజం కలుగుతుందని శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయ కమిటీ చైర్మెన్ ఏళ్ల నాగమణి బుచ్చిరెడ్డి, మాజీ సర్పంచులు అప్పం లక్ష్మీనర్సు, రాపోలు నిర్మల నర్సింహ, మేక కమల అశోక్‌రెడ్డి, అప్పం రామేశ్వరం అన్నారు. మండలంలోని సిరిపురం గ్రామంలోని శ్రీ భ్రమరాంబ మల్లికార్జునస్వామి ఆలయ ప్రాంగణంలో సద్దుల బతుకమ్మను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సందర్భంగా ఏబీఆర్ నాగమణి ట్రస్ట్ ఆధ్వర్యంలో దేవీ నవరాత్రులను పురస్కరించుకొని ఆలయాన్ని విద్యుద్దీపాలతో అలంకరించారు. అనంతరం ఏబీఆర్ నాగమణి ట్రస్టుఆధ్వర్యంలో భజనమండలి సభ్యులకు, భక్తులకు, మహిళలకు 150 మందికి నూతన దుస్తులను, చీరలను, 25 మంది చిన్న పిల్లలకు వస్త్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో రాపోలు రమేష్, సూదుల చంద్రారెడ్డి, భజన మండలి చైర్మెన్ దంతూరియాదగిరి, సభ్యులు బల్గూరిరవి, బల్గూరి లింగస్వామి, కొంగరిజంగయ్య, గంజిసత్యనారాయణ, కంకలమల్లేశం, రాపోలుఅండాలు,కొంగరిజంగులు, కొంగరివెంకటేశం, ఏళ్ల సునీత, వడ్డేపల్లి విఠోబా ఆలయ పూజారి జెల్లా అంజయ్య సాయి పాల్గొన్నారు.



షాషా ప్రయివేట్ కంపెనీ స్థలాన్ని సర్వే చేస్తున్న రెవెన్యూ అధికారులు

- షాషా కంపెనీ యాజమాన్యానికి తొత్తులుగా వ్యవహరిస్తే ఊరుకోం
- తాత్కాలికంగా సర్వే పనుల వాయిదా

నవతెలంగాణ-రాజపేట

రాజాపేట మండలం బేగంపేట రెవెన్యూ పరిధిలోని 216 సర్వేనెంబర్‌లో గల షాషా ప్రయివేట్ కంపెనీ స్థలం సర్వే పారదర్శకంగా జరగకపోతే ఆందోళన చేపట్టనున్నట్లు, అనుకూలంగా ప్రవర్తిస్తే ఊరుకోమని రైతులు హెచ్చరించారు. గురువారం బేగంపేట గ్రామంలో సర్వే నెంబర్ 216 సర్వే జరుగుతున్న సమయంలో రాజపేట మండల సర్వేయర్ కి ఉన్నతస్థాయి ఉద్యోగం వచ్చినందున సర్వే తాత్కాలికంగా నిలిపివేశారు. కొత్త సర్వేయర్ వచ్చిన తర్వాత పనులు ప్రారంభమవుతాయన్నారు. ఈ సర్వేనెంబర్‌లో 530 ఎకరాలు ఉన్నందున సర్వేకు ఎక్కువ సమయం పడుతుందని తెలియజేశారు.తహసీల్దార్, బేగంపేట రైతులకు, షాషా ప్రయివేట్ కంపెనీ వారికి ఈనెల 16వ తేదీన సంబంధించిన పాస్ పుస్తకాలు వెంట తీసుకొని తహసీల్దార్ కార్యాలయం వద్దకు రావాలని ఉత్తర్వులు జారీ చేశారు.

మహిశాసురమర్ధిని అలంకారంలో దుర్గామాత

నవతెలంగాణ-రాజాపేట

శ్రీ దేవి శరన్నవరాత్రోత్సవాల్లో భాగంగా శుక్రవారం శ్రీ మహిషాసుర మర్దిని అలంకారంలో అమ్మవారు భక్తులకు దర్శనం ఇచారు. ఈ సందర్భంగా రాజపేట మండల కేంద్రంలోని వివేకానంద పొట్టి శ్రీరాములు విగ్రహాల కూడలి వద్ద రాక్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కొలువుతీరిన అమ్మవారికి రాజపేట ఎస్సై నాగుల ఉపేందర్ యాదవ్, రాజపేట మండల జర్నలిస్టుల ఫోరం అధ్యక్షులు ఉప్పల రమేష్ స్వప్న దంపతులు పూజల్లో పాల్గొన్నారు. అమ్మవారి అలంకార విశిష్టతను పూజారి చలివేదుల రాజేశ్వర శర్మ వివరించారు.ఎస్సై నాగుల ఉపేందర్ యాదవ్, జర్నలిస్టుల ఫోరం అధ్యక్షులు ఉప్పల రమేశ్‌లను శాలువా, జ్ఞాపికలతో సత్కరించారు.



ఘనంగా సద్దుల బతుకమ్మ

నవతెలంగాణ-రాజపేట

మండలకేంద్రంలోని కురుమ కులస్తులు గురువారం జరిగిన సద్దుల బతుకమ్మ పండుగను ఉత్సాహంగా జరుపుకున్నారు. ఉదయం నుంచి వివిధ రకాల పూలను సేకరించి పోటా పోటీగా బతుకమ్మలను పేర్చారు. 45 కుటుంబాలు ఉన్న కురుమసంఘం వాళ్ల వివిధ ప్రాంతాల్లో ఉన్న ఆప్తులు, బంధువులు, గ్రామస్తులు కూడా హాజరయ్యారు.అనంతరం సమీప కుమ్మరికుంటలో బతుకమ్మలను నిమజ్జనం చేశారు.

ఇప్పుడు కండ్లు తెరవకుంటే భవిష్యత్ అంధకారమే

- టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రాపోలు నర్సింహ

నవతెలంగాణ-రామన్నపేట

కొమ్మాయిగూడెం- రామన్నపేట సరిహద్దు ప్రాంతంలో ఏర్పాటు చేయ తలపెట్టిన ఆదాని అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీని అడ్డుకోవడానికి ఇప్పుడు కళ్ళు తెరవకుంటే, భవిష్యత్ అంధకారం కావాల్సిందేనని అఖిలపక్ష నాయకులు, తెలంగాణ టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రాపోలు నర్సింహ హెచ్చరించారు. మండలంలోని సిరిపురం గ్రామంలోని శ్రీ కనకదుర్గ మండపంలో గురువారం రాత్రి ప్రత్యేకపూజలు నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ డ్రై ఫోర్ట్, లాజిస్టిక్ కంపెనీ పెడతామని చెప్పి రైతుల నుండి సేద్యం లో ఉన్న భూములు కొనుగోలు చేసి ఇప్పుడు సిమెంట్ ఫ్యాక్టరీ పెడతామనడం, ఇక్కడ రైతులను ప్రజలను మోసం చేసినట్లేనన్నారు.సిమెంట్ ఫ్యాక్టరీ ఏర్పాటయితే 20 కిలోమీటర్ల వరకు దుమ్ము, దూళి గాలి ద్వారా వ్యాపించి ఊర్లన్నీ దుమ్ముమయం అవుతాయని తెలిపారు.చేనేతకు కేంద్రమైన సిరిపురం గ్రామంలో నాణ్యమైనవస్త్రాలను తయారు చేయమని దుమ్మె పేర్కొని ఉంటుందన్నారు.70,80 లక్షలు పలుకుతున్న ఎకరం భూమి 10 లక్షలకు కూడా ఎవరు కొనరని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ప్రశాంతంగా జీవిస్తున్న ఈ ఊరు ప్రజలు సిమెంటు కాలుష్యం వల్ల రోగాల బారిన పడి చెట్టుకొక్కరూ, పుట్టకొకరుగా కావాల్సి వస్తుందన్నారు.ప్రజలందరూ స్వచ్ఛందంగా తరలివచ్చి సిమెంటు ఫ్యాక్టరీ ఏర్పాటును అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. ఈనెల 15న అఖిలపక్షం కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు సమావేశానికి తరలివచ్చి ప్రతినబూనాలన్నారు.ప్రజాభిప్రాయ సేకరణకు తరలివచ్చి అడ్డుకోవాలన్నారు.ఆదాని



ఆధ్వర్యంలో ఏర్పాటు చేయబోయే అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీ కనక ఏర్పాటైతే తర్వాత మనం చేసేది ఏమి ఉండదని హెచ్చరించారు.ఊర్లు ఖాళీ చేసి వెళ్ళిపోవాల్సిందేనని తెలిపారు.పార్టీలను పక్కకు పెట్టి స్వచ్ఛందంగా తరలిరావాలని, అందరం బాగుంటే మనకు నచ్చిన పార్టీలో పని చేయవచ్చునని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ బడుగు రమేష్, మాజీ సర్పంచ్ అప్పం లక్ష్మీనర్సు,నాయకులు రాపోలు రామేశ్వరం, గోశిక చక్రపాణి, గుండు శ్రీను పాల్గొన్నారు.



కనకదుర్గాదేవి విగ్రహం ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

హైదరాబాద్, నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శ్రీ కనకదుర్గాదేవి అమ్మవారిని భక్తులు నెలకొల్పి పూజలు జరుపుతుండగా, అమ్మవారి విగ్రహాన్ని గుర్తుతెలియని వ్యక్తులు ధ్వాంసం చేశారని, వారిపై చట్టపరమైన చటపరమైన చర్యలు తీసుకోవాలని, శ్రీ కనక దుర్గాదేవి మాలదారులు మేకల నరేష్ కోరారు. ఆలేరు మండలం గుండ్ల గూడెం గ్రామంలో శ్రీ కనకదుర్గా దేవి మాలదారులు శుక్రవారం సమావేశం నిర్వహించారు. అర్ధరాత్రి కరెంట్ కట్ చేసి, సీసీ కెమెరాలు పగలగొట్టి, అమ్మవారిని చేతిని విరగొట్టారని, చర్యను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.నిందితులను గుర్తించి కఠినంగా శిక్షించాలని కోరారు. ఈ సమావేశంలో శ్రీ కనకదుర్గాదేవి మాలదారులు ప్రశాంత్, శివ, రాజు, భాను, సురేష్,నరేష్‌కుమార్,సాయి,క్రాంతి, సందీప్,యశ్వంత్ మహేష్, పవన్, వినయ్, సాయి, హరీష్, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి మృతి

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి

రోడ్డు ప్రమాదంలో గాయపడి మృతి చెందిన సంఘటన మున్సిపల్ పట్టణ కేంద్రంలో చోటుచేసుకుంది ఎస్సై భాస్కర్‌రెడ్డి తెలిపారు.బుధవారం సాయంత్రం సమయంలో కుడికాల వెంకటేశం తండ్రి లేట్ సత్తయ్య, వయస్సు: 55 సంవత్సరాలు, , అతను తన స్కూటీ TG30 5861 పై భువనగిరి నుండి పోచంపల్లికి తన స్కూటీ పై వస్తుండగా మార్గమధ్యలో ముక్తాపూర్ రైస్‌మిల్లు వద్దకు చేరుకోగా, రాత్రి సుమారు 8:30 గంటలకు ఒక గేదె అకస్మాత్తుగా రోడ్డుపైకి అడ్డు రాగా, ఆ సమయంలో తన స్కూటీని అదుపు చేసేందుకు ప్రయత్నించగా అదుపుతప్పి గేదెను డీకొట్టి రోడ్డుపై పడడంతో కుడికాల వెంకటేశం తలకు వెనుక వైపు బలమైన గాయమైంది. అంబులెన్స్‌లో చికిత్స నిమిత్తం బంజారాహిల్స్‌లోని ఆస్పత్రికిగా తరలించగా చికిత్స పొందుతూ శుక్రవారం ఉదయం మరణించారు.మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం భువనగిరి ప్రభుత్వాస్పత్రికి తరలించారు.కుడికాల శ్రీకాంత్ ఫిర్యాదు మేరకు పోచంపల్లి పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.



సద్దుల బతుకమ్మలో ఎంపికలు

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు మండల కేంద్రంలో గురువారం రాత్రి జరిగిన సద్దుల బతుకమ్మ వేడుకలలో బతుకమ్మ పోటీలు నిర్వహించారు.సహజ పూలతో తయారు చేసినటువంటి బతుకమ్మల ఎంపికలో ప్రథమ బహుమతి పుట్ట రేణుక, ద్వితీయ బీజన లక్ష్మి, తృతీయ మద్దూరి రమాదేవి, కన్సోలేషన్స్ గొట్టిపాముల ధనలక్ష్మి, ఘన గాని చిత్ర, భేతి బాలమణి, మేదరి అందాలు, పాటలు పాడినందుకు పద్మ పద్మ ఎంపికైనట్లు నిర్వాహకులు బేతి రాములు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



బీఆర్ఎస్‌కు నట్వ గిరిధర్ రాజీనామా

నవతెలంగాణ-చింతపల్లి



వ్యక్తిగత కారణాలతో బీఆర్ఎస్‌కు రాజీనామా చేసినట్టు బీఆర్ఎస్ జిల్లా మాజీ కార్యదర్శి నట్వగిరిధర్ శుక్రవారం తెలిపారు.తాను చింతపల్లి గ్రామ మాజీ సర్పంచిగా చేశానని, కొన్ని వ్యక్తిగత కారణాల కారణంగా ఆరోగ్య రీత్యా పార్టీకి బీఆర్ఎస్‌కు రాజీనామా చేస్తున్నట్లు పేర్కొన్నారు. చింతపల్లి గ్రామ సర్పంచ్‌గా, ఎంపీటీసీ సభ్యునిగా,బీఆర్ఎస్ జిల్లా కార్యదర్శిగా, మండల అధ్యక్షునిగా వివిధ హోదాలలో పనిచేశానన్నారు.20ఏండ్ల నుండి అన్ని విధాలుగా తనకు సహకరించిన బీఆర్ఎస్ మండలనాయకులు, కార్యకర్తలకు, మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్‌లకు ధన్యవాదాలు తెలిపారు.తాను ఏ రాజకీయ పార్టీలోనూ చేరనని చెప్పారు.

నల్లగొండ ఐసీడీఎస్ పీడీగా కృష్ణవేణి

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్



నల్లగొండ జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారినిగా కృష్ణవేణి శుక్రవారం బాధ్యతలను స్వీకరించార్నునల్గొండ జిల్లా పిడిగా విధులు నిర్వహిస్తున్న కృష్ణవేణి ఎన్నికల బదిలీలలో భాగంగా గత ఫిబ్రవరి నెలలో యాదాద్రి భువనగిరి జిల్లా పీడీ వెళ్లారు. చింతపల్లి మండలసీడీపీఓగా విధులు నిర్వహిస్తున్న సక్కుబాయి ఇంతకాలం పీడీగా విధులు నిర్వర్తించారు.కాగా ఆమె నుండి కృష్ణవేణి బాధ్యతలను తీసుకున్నారు.

తహసీల్దార్ల బదిలీల్లో కదలిక

- ఎన్నికల సమయంలో ఇతర జిల్లాలకు వెళ్లిన 33 మంది తహసీల్దార్లు
- త్వరలో జిల్లాకు వచ్చేందుకు అవకాశం

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

ఎన్నికల కోడ్ నేపథ్యంలో శాసనసభ, లోక్ సభ ఎన్నికల సందర్భంగా నల్గొండ జిల్లా నుంచి ఇతర జిల్లాలకు బదిలీ అయిన తహసీల్దార్ల బదిలీపై కదలిక వచ్చింది. ఎన్నికలు ముగిసినప్పటి నుంచి పాతజిల్లాలకు వెళ్లేందుకు ఎదురు చూస్తున్న తహసీల్దార్లు మూడురోజుల్లో దరఖాస్తు చేసుకోవాలని రాష్ట్ర భూపరిపాలన ముఖ్య కమిషనర్ నవీన్ మిట్టల్ కలెక్టర్లకు గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లా నుంచి గత ఎన్నికలకు ముందు 33 మంది తహసీల్దార్లు ఇతర జిల్లాలకు వెళ్ళగా ఇతర జిల్లాల నుండి నల్లగొండ జిల్లాకు వచ్చారు.దీంతోపాటు డిప్యూటీ తహసీల్దార్లు తహసీల్దార్లుగా పదోన్నతి పొంది ఇతర జిల్లాలకు వెళ్లగా వారు సైతం తిరిగి సొంత జిల్లాకు వచ్చేందుకు ప్రయత్నాలు ప్రారంభించారు.దసరాలోపు ఎన్నికల బదిలీలకు సంబంధించిన తహసీల్దార్లను పూర్వజిల్లాలకు పంపేందుకు చర్యలు తీసుకుంటామని ఇటీవల తహసీల్దార్ల రాష్ట్ర సదస్సులో రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి హామీ ఇచ్చిన నేపథ్యంలో బదిలీలపై కసరత్తు జరుగుతుంది. మొత్తం మీద ఈనెలలో బదిలీల ప్రక్రియ జరగనున్నట్టు సమాచారం.



పేద పిల్లలకు నాణ్యమైన విద్యను అందించేందుకు ..

ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలు

- రూ.300 కోట్ల వ్యయంతో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల పైలాన్ ఆవిష్కరణ
- పది నెలలోనే 70 వేల ఉద్యోగాలు ఇచ్చాం
- రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి



నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

కోటీశ్వరుల పిల్లల మాదిరిగానే పేద పిల్లలకు నాణ్యమైన విద్యను అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలను కట్టిస్తున్నదని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు.శుక్రవారం ఆయన నల్గొండ జిల్లాకేంద్రంలో ని గంధం వారి గూడెం వద్ద రూ.300 కోట్లవ్యయంతో నిర్మించనున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల పైలాన్ ఆవిష్కరించారు. ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఇంగ్లీష్ ,తెలుగు మీడియంలలో పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్నామన్నారు.ఈ పాఠశాలల్లో ఎస్సీ,ఎస్టీ, బీసీ మైనారిటీ పిల్లలందరూ కులమతాలకు అతీతంగా చదువుకోవచ్చని తెలిపారు.ఈ పాఠశాలల్లో చదువుతోపాటు అన్ని వసతులు ఉంటాయని, ప్లే గ్రౌండ్స్ ఏర్పాటు చేస్తున్నామని, క్రీడల వల్ల మానసికంగా విద్యార్థులు ఎదుగుతారని చెప్పారు.ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల శంకుస్థాపనతో తెలంగాణకు ఒక రోజు ముందుగానే దసరా పండుగ వచ్చిందన్నారు.రూ.5000 కోట్లవ్యయంతో రాష్ట్రంలోని 28 నియోజకవర్గాలలో మొదటి విడతన ఇంటిగ్రేటెడ్ రెసిడెన్సిల్ పాఠశాలలను ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు.నల్గొండలో చేపట్టిన ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణాన్ని 8 నెలల్లో పూర్తి చేస్తామని తెలిపారు. పేదవానికి చదువు చెప్పిస్తేనే కుటుంబంతో పాటు, రాష్ట్రం, దేశం బాగుపడుతుందని తెలిపారు.అందువల్ల పేదలందరూ తమ పిల్లలను ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల్లో చేర్పించాలని కోరారు. 25 ఎకరాల సువిశాల ప్రదేశంలో ఈ పాఠశాలలను చేపట్టడం జరిగిందని, రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలో ఇలాంటి పాఠశాలలు ఏర్పాటు చేస్తున్నామని మంత్రి వెల్లడించారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన పది నెలల్లోనే 70 వేల మందికి ఉద్యోగాలు ఇచ్చామని ,త్వరలోనే మరికొన్ని ఉద్యోగాలకు నోటిఫికేషన్లు ఇవ్వనున్నామని చెప్పారు.కృష్ణా నీటితో జిల్లాలోనిప్రతి ఎకరాకు సాగునీరు అందించి రైతుల కాళ్ళు కడిగినప్పుడే తన కల నెరవేరుతుందని మంత్రి అన్నారు .రైతుల సంక్షేమంలో భాగంగా ఏకకాలంలో 2 లక్షల రూపాయలను రుణమాఫీ చేయడం జరిగిందని, రెండు లక్షల కన్నా మించి రుణాలు ఉన్నవారి రుణాలు కూడా త్వరలోనే మాఫీ చేయనున్నామని మంత్రి వెల్లడించారు.జిల్లాలో ఎస్ఎల్‌బీసీ సొరంగం ద్వారా రెండు పంటలకు సాగునీరు అందించేందుకుగాను ఎస్ఎల్బీసీ టన్నెల్ మిషన్ విడిభాగాలను అమెరికా నుంచి తెప్పించి ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.తద్వారా శ్రీశైలంలో డెడ్ స్టోరేజీలో నీరున్నప్పటికీ సైతం నల్గొండ జిల్లాకు సాగునీరు అందుతుందని తెలిపారు. గతేడాది కరువు కారణంగా జిల్లాలో పంటలు పండలేదని, ఎస్ఎల్బీసీ పూర్తయితే రెండేండ్లలో 4 లక్షల ఎకరాలకు సాగునీరందిస్తామని వెల్లడించారు. నాగార్జునసాగర్ ప్రాజెక్టు ఎడమ కాల ద్వారా నీరు వదిలినప్పటికీ కాలువలలో చెట్లు, ముళ్ళపదలు, పూడిక కారణంగా చివరి వరకు సాగునీరు అందదన్న ఉద్దేశంతో తన సొంత నిధులు వెచ్చించి కాలువల్లో మరమ్మతులు చేపట్టామన్నారు.బ్రాహ్మణవెల్లెంల ద్వారా సాగు నీరిచ్చేందుకు ఇటీవల రూ.25 వేల కోట్లను విడుదల చేసిందన్నారు.నల్గొండ జిల్లా కేంద్రంలో చేపట్టిన మెడికల్ కళాశాల పూర్తి చేసేందుకు 45 కోట్ల రూపాయలు మంజూరు చేయించడం జరిగిందని, పనులు పూర్తయ్యాయన్నారు.నవంబర్‌లో సీఎం రేవంత్‌రెడ్డి చేతులమీదుగా ప్రభుత్వ వైద్య కళాశాలను ప్రారంభించనున్నట్లు తెలిపారు.30 వేల కోట్ల రూపాయల వ్యయంతో రీజినల్ రింగ్ రోడ్డు నిర్మాణాన్ని చేపడుతున్నామని పేర్కొన్నారు.ఎస్పీ శరత్‌చంద్రపవార్ మాట్లాడుతూ ఇంటిగ్రేటెడ్ రెసిడెన్సియల్ పాఠశాలలు పేద విద్యార్థులకు ఒక గొప్ప వరం అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్,రోడ్లు, భవనాల శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్ సత్యనారాయణరెడ్డి, డీఈ గణేష్, జెడ్పీ సీఈఓ ప్రేమ్‌కరణ్‌రెడ్డి, డీఈఓ భిక్షపతి, డీఆర్డీఓ పీడీ శేఖర్‌రెడ్డి, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిలో మునుగోడు దిక్సూచి అయ్యేంత వరకు అహర్నిశలు కృషి చేస్తా



నవతెలంగాణ-మునుగోడు

రాష్ట్రంలోనే మునుగోడు నియోజకవర్గాన్ని అభివృద్ధి చూసి తెలంగాణ మొత్తం వచ్చి మునుగోడును చూసి వెళ్లే విధంగా అన్ని రంగాలలో అభివృద్ధి చేసి దిక్సూచిగా తీర్చిదిద్దేంతవరకు అహర్నిశలు కృషి చేస్తానని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. మండలంలోని కల్వకుంట్ల గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం రూ.100 కోట్ల నిధులతో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణపనులకు నిధులు మంజూరు చేయగా, శుక్రవారం శంకుస్థాపన చేసి మాట్లాడారు.మునుగోడు ప్రజలకు రావాల్సిన హక్కులు, నిధులు,అభివృద్ధి విషయంలో ఏ త్యాగానికైనా ఏ పోరాటానికైనా సిద్ధమేనన్నారు.రాజీ పడే ప్రసక్తే లేదన్నారు.పిల్లల భవిష్యత్ కోసం నిర్మించుకునేది పాఠశాల కాదు..దేవాలయం లాంటిదన్నారు. మునుగోడు నియోజకవర్గంలో ప్రతి మండలానికి మండలానికి ఆరు పాఠశాలల చొప్పున 50 పాఠశాలలు కట్టించే బాధ్యత నాది అని హామీ ఇచ్చారు. మునుగోడు నియోజకవర్గంలో విద్యా, వైద్య విషయంలో నిర్లక్ష్యం జరిగిందని,దానిని సరి చేయాల్సిన బాధ్యత నాతో పాటు మీ అందరి పైన ఉందని తెలిపారు. రాష్ట్రంలో 119 మంది ఎమ్మెల్యేలలో ఏ ఒక్క ఎమ్మెల్యే కూడా బెల్ట్ షాపులు మూసివేయించలేదన్నారు.గ్రామాల అభివృద్ధి జరగాలంటే విద్య వైద్యం వికసించాలంటే ప్రజలందరూ బెల్ట్ షాపుల విషయంలో కఠినంగా వ్యవహరించాలని సూచించారు.గతంలో కులమత బేధాలు లేకుండా అందరూ ఒకే చోట చదువుకున్నాం..మళ్ళీ ఇప్పుడు అదే పద్ధతిలో ముందుకు వెళ్లాలని ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందన్నారు.మునుగోడు నియోజకవర్గానికి మొదటి విడతలోనే స్కూల్ మంజూరుకు కృషిచేసిన సీఎం రేవంత్‌రెడ్డికి, ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్కకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.డీసీసీబీ చైర్మెన్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ పూర్ణచందర్‌రావు, చండూరు ఆర్డీవో సుబ్రహ్మణ్యం, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు నారా బోయిన రవి ముదిరాజ్, వెదిరే మెగారెడ్డి, వెదిరే విజేందర్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీలు జాజుల అంజయ్య ప్రభాకర్, పాశం సురేందర్‌రెడ్డి, మాజీ ఎంపీపీలు పోలగొని సత్యం, కర్నాటి స్వామి, మాజీ సర్పంచులు జాల వెంకన్నయాదవ్, పగిళ్ల భిక్షమయ్య, జిల్లా, మండల వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



చెరుపల్లిని పరామర్శించిన సీపీఐ(ఎం) నాయకులు

నవతెలంగాణ-చిట్యాల

సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు తల్లి లక్ష్మమ్మ మృతి పట్ల ఆ పార్టీ రాష్ట్ర నాయకులు సంతాపం తెలిపి, వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు.శుక్రవారం చిట్యాల మండల కేంద్రంలోని సీతారాములు ఇంటికి వెళ్ళి పరామర్శించారు.ఈ సందర్భంగా ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ లక్ష్మమ్మ కు ఒక కుమార్తె, ఐదుగురు కుమారులు సంతానం కలరన్నారు.పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు రెండవ కుమారుడని, అతనిపై ఎన్నిసార్లు దాడులు, దౌర్జన్యాలు, నిర్బంధాలు జరిగినా లక్ష్మమ్మ అధైర్య పడని ధీశాలి అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు సయ్యద్ హాశం, నెమ్మాది వెంకటేశ్వర్లు,బొమ్మిడి లక్ష్మీ నారాయణ, కోట గోపి, పుచ్చకాయల నర్సిరెడ్డి, జిట్ట నగేష్, సీతారాములు కుటుంబ సభ్యులు రామచంద్రం, జానకి రాములు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగుల భవనాన్ని ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలని వినతి

నవతెలంగాణ-మునుగోడు

నాంపల్లి మండలంలోని హైదరాబాద్ రోడ్డు సమీపంగా ఎస్‌బీఐ బ్యాంక్ ఎదురుగా ఉద్యోగ ఉపాధ్యాయుల భవనాన్ని అక్రమించి అక్రమంగా భవనాన్ని రాత్రికి రాత్రే నిర్మించిన వారిపై చర్యలు తీసుకోవాలని నాంపల్లి మండల ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు గేర నర్సింహ శుక్రవారం మునుగోడు మండలంలోని ఇంటిగ్రేటెడ్ స్కూల్ శంకుస్థాపన కార్యక్రమానికి విచ్చేసిన గౌరవ మునుగోడు నియోజకవర్గ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొన్నేండ్లుగా ఉద్యోగ ఉపాధ్యాయ భవనం అక్రమానికి గురైతున్న సందర్భంలో ఈ విషయమై ఇప్పటికే నల్లగొండ కలెక్టర్ కు, ఎ జిల్లా పంచాయతీరాజ్ అధికారికి తెలియపరిచామన్నారు.అయినా కొంత నిర్లక్ష్యం వల్ల అక్రమంగా భవనం నిర్మించారని వెంటనే ఆ భవనాన్ని కూల్చివేసి ఉద్యోగ మరియు ఉపాధ్యాయులకు భవన స్థలాన్ని అప్పజెప్పే విధంగా చర్యలు తీసుకుంటామని, వెంటనే ఈ విషయమై సంబంధిత అధికారులతో మాట్లాడతానని ఎమ్మెల్యే తమకు హామీ ఇచ్చినట్టు తెలిపారు.వినతిపత్రం అందజేసిన వారిలో మునుగోడు నియోజకవర్గ ఉపాధ్యాయులు పెరిక నర్సింహ, బిక్కుమల్ల రాములు, నాంపల్లి సైదులు, నరేష్ ఉన్నారు.



ఎమ్మెల్యే ఫ్లెక్సీకి పాలాభిషేకం

నవతెలంగాణ-చిట్యాల

చిట్యాల మండలంలోని బోంగోనిచెర్వు గ్రామ శివారులోని కందోనిచెరువు ఇటీవల పిల్లాయిపల్లి కాల్వ ద్వారా వస్తున్న నీటితో నిండి అలుగు పోస్తుంది. 40 ఏండ్లలో మొదటిసారిగా బోంగోనిచెర్వు, వెలిమినేడు గ్రామానికి చెందిన రైతులు హర్షం వ్యక్తం చేస్తూ నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఫ్లెక్సీకి కందోనిచెరువు చెరువు వద్దనే శుక్రవారం గ్రామ కాంగ్రెస్ నాయకులు, రైతులు పాలాభిషేకం చేశారు. ఎమ్మెల్యే వీరేశం సహకారంతో పిల్లాయిపల్లికాల్వకు మరమ్మతులుచేయించడంతో చెరువులు, కుంటలు నిండి అలుగుపోస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఆ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు కందాటి మహేందర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మెన్ ఏనుగు రఘుమారెడ్డి, మాజీ చైర్మెన్ పిశాటి భీష్మారెడ్డి, మాజీ సర్పంచ్ సామిడి మోహన్‌రెడ్డి, రామాలయ గుడి చైర్మెన్ సామిడి సాయికృష్ణారెడ్డి, రైతులు తీగలశ్రీధర్‌రెడ్డి, సామిడి యాదిరెడ్డి, కట్ట ఆశయ్య, బండారు శ్రీకాంత్‌రెడ్డి, కొలను బుచ్చిరెడ్డి, గునమళ్ళ భిక్షపతి, కట్టకిరణ్, సామ అంజిరెడ్డి, సామిడి బాబుల్‌రెడ్డి పాల్గొన్నారు.

పీఆర్టీయూ రాష్ట్ర కమిటీ సభ్యులుగా మండల ఉపాధ్యాయులు

నవతెలంగాణ-పెన్‌పహాడ్

పీఆర్టీయూ రాష్ట్ర కౌన్సిల్ సమావేశంలో రాష్ట్ర కమిటీలో పొందిన మండలానికి చెందిన వివిధ పాఠశాలల్లో ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న వారు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులుగా నెమ్మని వెంకటేశ్వర్లు, యరగాని లింగయ్య, మామిడి వెంకటయ్య, ఎండి జమాల్ షరీఫ్, కొనుగంటి గవాస్కర్ రెడ్డిలు ఎన్నిక కాగా, రాష్ట్ర ఉపాధ్యక్షులుగా కొచ్చర్ల ప్రభాకర్, యర్రంశెట్టి రవీందర్, రాచూరి కృష్ణయ్య, రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికైన బొమ్మిడి కృష్ణయ్యలు ఎన్నికయ్యారు.

హైవే రోడ్డుపై సిమెంట్ లారీ దగ్ధం

నవతెలంగాణ-చిట్యాల

చిట్యాల పట్టణ శివారులో హైవేపై ఓ సిమెంట్ లోడుతో వెళ్తున్న లారీ ప్రమాదవశాత్తు హైవే రోడ్డు పక్కన గల కల్వర్టును ఢీకొట్టడంతో మంటలు అంటుకుని శుక్రవారం పూర్తిగా దగ్ధమైంది. స్థానికులు



తెలిపిన వివరాల ప్రకారం..నార్కట్‌పల్లి వైపు నుండి చిట్యాల మీదుగా హైద్రాబాద్ వైపుకు సిమెంట్ లోడుతో వెళుతున్న లారీ శుక్రవారం ఉదయం చిట్యాల పట్టణ శివారులో హైవే రోడ్డుపై రైల్వే స్టేషన్‌కు వెళ్ళే ఎక్స్‌రోడ్డులోని కల్వర్ట్ గోడలను ఢీకొట్టింది.దీంతో లారీ డీజిల్ ట్యాంకర్ కల్వర్ట్ గోడలను ఢీకొట్టడంతో పగిలిపోయి మంటలు అంటుకున్నాయి. దీంతో లారీ పూర్తిగా దహనమైంది.కాగా సిమెంటులోడుతో వెళ్తున్న లారీ దగ్ధమైన ప్రమాద సంఘటనకు కొద్దిగా ముందుదూరంలో గురువారం రాత్రి ఇసుక లోడుతో వెళుతున్న లారీ ప్రమాదవశాత్తు అదుపుతప్పి పల్టీ కొట్టింది. దీంతో ఈ పల్టీ కొట్టిన ఇసుక లోడు లారీ హైవే రోడ్డు ప్రక్కనే పడి ఉండడంతో ఈ లారీని తప్పించబోయి సిమెంటు లోడ్తో వెళుతున్న లారీ అదుపుతప్పి కల్వర్టు గోడలను డీకోట్టి ప్రమాదానికి గురైనట్టు తెలుస్తోంది. కాగా ఈ ప్రమాదాలలో లారీలను నడుతున్న డ్రైవర్లు వెంటనే లారీల నుండి దిగిపోవడంతో ప్రాణాపాయ స్థితి తప్పించుకున్నారు. లారీ ఐబి రోడ్డు పైన దహనమై పడి ఉండడం రహదారిపై కిలోమీటర్ల మేరకు గంటల తరబడి ట్రాఫిక్ జాం ఏర్పడింది.దీంతో వాహనదారులు హైవే రోడ్డుపై గల వాహనాల్లోనే ఉండిపోయి ఇబ్బందులు పడ్డారు. దీంతో నార్కట్‌పల్లి సీఐ నాగరాజు, చిట్యాల ఎస్ఐ ధర్మ రహదారిపై ట్రాఫిక్ ఇబ్బందులను క్రమబద్ధీకరించారు.

ప్రజల పక్షాన పోరాడేది కమ్యూనిస్టులే

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి



నిరంతరం ప్రజల పక్షాన పోరాడేది, ప్రజల అభివృద్ధి చూసేది కమ్యూనిస్టులేనని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు ఎస్ ఆర్.వెంకటేశ్వర్లు మండల కార్యదర్శి చెరుకు పెద్దులు అన్నారు.శుక్రవారం నార్కట్‌పల్లి మండలం బీ.వెల్లంల గ్రామంలో ఆ పార్టీ 14వ శాఖ మహాసభ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బ్రాహ్మణవెల్లెంల ఉదయ సముద్రం ప్రాజెక్టు పనులు తొందరగా పూర్తి చేయాలని, ఇది పూర్తి చేయడం వలన జిల్లాలోని చాలా గ్రామాలకు సాగునీరు, తాగునీరు అందుతుందన్నారు.దీనికోసం చాలామంది రైతులు ఎదురుచూస్తున్నారని తెలిపారు.ఈ ప్రాజెక్టులో కుంభకోణం ఆరోపణలు వస్తున్నాయన్నారు. పంపకానికి సిద్ధంగా ఉన్న డబల్ బెడ్ రూమ్ ఇండ్లను పేద ప్రజలను గుర్తించి పంపిణీ చేయాలన్నారు.మహాసభ అనంతరం నూతన శాఖ కార్యదర్శిగా సోమనబొయిన నర్సింహాను ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కమిటీ సభ్యులు సోమనబొయిన సైదులు, దామర నరసింహ శ్రీను బొడ్డుపల్లి సైదులు లింగస్వామి, నర్సింహ, తదితరులు పాల్గొన్నారు.

తెలుగు ఉపాధ్యాయునిగా ఎంపికైన మనిమద్దె వాసి

నవతెలంగాణ-శాలిగౌరారం



ఇటీవల ప్రకటించిన డీఎస్సీ ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి తెలుగు ఉపాధ్యాయునిగా శాలిగౌరారం మండలం మనిమద్దె గ్రామానికి చెందిన ఇటికాల చంద్రయ్య యాదమ్మ దంపతుల పుత్రుడు కుమారస్వామి ఎంపికయ్యాడు.అతి సామాన్య నిరుపేద దళిత కుటుంబంలో పుట్టి ఎన్నో కష్టనష్టాలకు ఓర్చి అంచెలంచెలుగా యూనివర్సిటీ చేరుకుని జాతీయ స్థాయిలో యూజీసీ నిర్వహించే నెట్ పరీక్షలో ప్రతిభ కనబరిచి ఫెలోషిప్ సాధించి ఉస్మానియా యూనివర్సిటీలో పీహెచ్‌డీలో ప్రవేశం పొంది పరిశోధకుడు అయ్యారు.ఆ తర్వాత ప్రభుత్వ ఉద్యోగమే లక్ష్యంగా అహర్నిశలు శ్రమించి తెలుగు ఉపాధ్యాయునిగా ఎంపికయ్యారు.ఆర్థిక పరిస్థితి అంతంతమాత్రమే ఐన శ్రమకు ఓర్చి ప్రభుత్వ ఉద్యోగం సాధించి నేటి యువతకు ఆదర్శంగా నిలిచిన సందర్భంగా గ్రామస్తులు, మిత్రులు, శ్రేయోభిలాషులు శుభాకాంక్షలు తెలియజేశారు.

కమిషనర్ పద్ధతి మార్చుకోవాలి

- మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ



నవతెలంగాణ-సూర్యాపేట

గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో పదేళ్లపాటు నిర్వహించిన బతుకమ్మ వేడుకల్లో మహిళలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా నిర్వహించారని, ఈ ఏడాది మున్సిపల్ కమిషనర్ సరైన ఏర్పాట్లు చేయక మహిళలు ఇబ్బందులు పడ్డారని మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ విమర్శించారు. శుక్రవారం స్థానిక క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. రాజకీయాలకు అతీతంగా మున్సిపల్ కమిషనర్ పనిచేయాల్సి ఉన్నప్పటికీ అలా చేయడం లేదని అధికార పార్టీ నాయకులు చెప్పే పనులు కమీషన్లు వచ్చే పనులు మాత్రమే చేస్తున్నారని ఆరోపించారు. మున్సిపల్ చైర్‌పర్సన్‌కు తెలియకుండా సొంత నిర్ణయాలు తీసుకుంటూ ఇన్‌చార్జి పాలనకు తలొగ్గి పనిచేస్తున్నారని ఆరోపించారు. జిల్లా కేంద్రంలో బతుకమ్మ వేడుకల ఏర్పాట్లు మహిళల ఆనందాన్ని హరించి వేశాయన్నారు. మున్సిపల్ కమిషనర్ ఏర్పాట్లు ఏమి చేస్తున్నారని అడుగుదామంటే ఫోను ఎత్తి సమాధానం చెప్పే పరిస్థితి లేదన్నారు. ప్రజల చేత ఎన్నుకోబడ్డ పాలకవర్గం చెబితే చేయని పనిని ఇన్‌చార్జిలు చెబితే వెంటనే చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రోటోకాల్ పాటించకుండా ఏదైనా అడిగితే పై నుంచి ఆర్డర్ అని చెబుతున్నాడని పై ఆదేశాలకు ఎందుకు భయపడుతున్నారో కమిషనర్ సమాధానం చెప్పాలన్నారు. బతుకమ్మ ఏర్పాట్ల విషయానికి వస్తే స్టేజి కూడా సరిగా లేదని పదేండ్లు మంత్రిగా పనిచేసి ప్రస్తుతం ఎమ్మెల్యేగా ఉన్న జగదీశ్ రెడ్డి వస్తే కమిషనర్ స్టేజి వద్ద లేకుండా పోయారన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ పుట్ట కిషోర్, టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు సవరల సత్యనారాయణ, కౌన్సిలర్ ఎస్.కె తాహెర్ పాషా, ఆకుల కవిత, మున్సిపల్ కోఆప్షన్ సభ్యురాలు పెద్దపంగు స్వరూప, బిఆర్ఎస్ జిల్లా నాయకులు బత్తుల రమేష్, భత్తుల జానీ యాదవ్ తదితరులు ఉన్నారు.

గ్రామంలో మద్యాన్ని నిషేధించాలి

- ఎస్ఐకి గట్టికల్ గ్రామస్తుల వినతి

నవతెలంగాణ-ఆత్మకూర్ ఎస్

మద్యం మహమ్మారితో ఎన్నో కుటుంబాలు ఆగమవుతున్నాయని గుర్తించిన మండల పరిధిలోని గట్టికల్లు గ్రామస్తులు గ్రామంలో సంపూర్ణ మద్యపానం నిషేధం అమలు చేయాలంటూ బెల్ట్ షాపులు నిర్వహించకుండా చట్ట పరంగా చర్యలు తీసుకోవాలంటూ శుక్రవారం గట్టికల్ గ్రామస్తులు ఆత్మకూరు ఎస్సై వై.సైదులుకు వినతిపత్రం అందజేశారు. గ్రామం నుండి ఆత్మకూరు పోలీస్ స్టేషన్ వరకు ర్యాలీగా వచ్చి గ్రామంలో మద్యనిషేధం అమలు చేసేందుకు గ్రామస్తులం ఏకగ్రీవ తీర్మానం చేశామని అక్రమంగా ఎవరైనా మద్యం విక్రరించినట్లయితే చట్టపరంగా చర్యలు తీసుకొని గ్రామంలో మద్యపాన నిషేధ అమలుకు అధికారికంగా సహకరించాలంటూ గ్రామస్తులు ఎస్ఐని కోరారు. ఈ సందర్భంగా గ్రామాల్లో యువకులు బైక్ ర్యాలీ నిర్వహించి ఈనెల 14 నుండి సంపూర్ణ మద్యపాన నిషేధాన్ని అమలు చేస్తున్నామని అందుకు అందరు సహకరించాలని శాంతియుత బైక్ ర్యాలీ నిర్వహించారు.



జమిలి ఎన్నికలను రాష్ట్ర ప్రభుత్వం వ్యతిరేకించాలి

నవతెలంగాణ-మోత్కూర్

సమాఖ్య స్ఫూర్తిని,రాష్ట్రల హక్కులను హరించే, ఒకేదేశం, ఒకేఎన్నిక, ప్రతిపాదనను కేంద్రం వెనక్కి తీసుకునే విధంగా, కేరళ రాష్ట్రం మాదిరిగా, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కూడ అసెంబ్లీ తీర్మానం చేయాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు.లోకసభ ఎన్నికల నాటికి ఐదేండ్లు పూర్తి కాని, శాసన సభల కాలపరిమితిని తగ్గించి, ఒకేసారి ఎన్నికలు జరపాలనే అత్యున్నత కమిటీ ప్రతిపాదన, రాష్ట్ర ప్రభుత్వాలు, స్థానిక సంస్థలు, ఎన్నికైన ప్రజా ప్రతినిధులను, ఎన్నుకున్న ప్రజలను అవమానించడమే అవుతుందని విమర్శించారు. ప్రజాస్వామ్య హక్కులను, ఉల్లంగించటమే కాక, ప్రజల సార్వభామాధికారాన్ని సవాలు చేస్తుందన్నారు.ఆయన వెంట ఆ పార్టీ మండల కమిటీ సభ్యులు పసునూరి చంద్రారెడ్డి, దడిపల్లి ప్రభాకర్, కురిమేటి యాదయ్య ఉన్నారు.

5

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి

శనివారం | అక్టోబర్ 12 , 2024 | www.navatelangana.com

విజయాలకు చిహ్నమే విజయదశమి

- మాజీమంత్రి, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట

చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక దసరా పండుగ అని మాజీమంత్రి, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ విజయదశమి అందరిలో శాంతి, శ్రేయస్సు, సంతోషాన్ని పెంపొందించాలని తెలిపారు. దసరా రోజున కుటుంబ సభ్యులంతా సామూహికంగా సంబురాలు జరుపుకోవడం తెలంగాణ సబ్బండ వర్గాల ఐక్యతకు నిదర్శనం అని తెలిపారు. శమిపూజ చేసి జమ్మి ఆకును బంగారంగా స్వీకరించే గొప్ప సంస్కృతి మనదని చెప్పారు.పాలపిట్ట, జమ్మి చెట్టును రాష్ట్ర చిహ్నాలుగా గుర్తించిన ఘనత కేసీఆర్ దే అని పేర్కొన్నారు.దుర్గామాత కృపాకటాక్షాలు అందరిపై ఉండాలని కోరారు.దసరా, అమ్మవారి నిమజ్జన వేడుకలు ప్రశాంతంగా జరుపుకోవాలని పేర్కొన్నారు.

ఉత్తమ బతుకమ్మలకు చీరలు అందజేత

నవతెలంగాణ-శాలిగౌరారం



సద్దుల బతుకమ్మ పండుగను పురస్కరించుకొని శాలిగౌరారం లయన్స్ క్లబ్, చైత్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలను నిర్వహించారు.శాలిగౌరారం, తిరుమలరాయినిగూడెం, బాలిశెట్టిగూడెం, శాలిగౌరారం మార్కెట్, పావురాలగూడెం, ఇటుకులపహాడ్ గ్రామాల్లో నిర్వహించిన బతుకమ్మ వేడుకల్లో ఉత్తమ బతుకమ్మలను పేర్చిన మహిళలకు చైత్ర ఫౌండేషన్ చైర్మెన్ యంగళి రామకృష్ణ గౌడ్,లయన్స్ క్లబ్ పాస్ట్ జోన్ చైర్మెన్ యర్ర శంభులింగారెడ్డి, చార్టర్ ప్రసిడెంట్ బుడిగె శ్రీనివాసులు, లయన్స్ క్లబ్ అధ్యక్షులు డెంకల సత్యనారాయణ చీరలు అందజేశారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు వడ్లకొండ భిక్షం, దునక వెంకన్న, దామెర్ల శ్రీనివాస్, రామడుగు వెంకట్రామ శర్మ, మద్ది వెంకటరెడ్డి, గుండు పరమేష్, గుండ్ల రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

దసరా సందడి..



- దసరా ఆఫర్లతో కళకళలాడిన దుకాణాలు
- హైదరాబాద్‌ను తలపించిన సూర్యాపేట

నవతెలంగాణ-సూర్యాపేట

సూర్యాపేట జిల్లాలో ఈసారి దసరా పండుగ సందడి మరింత పెరిగింది. పట్టణం జనరంజక వాతావరణం, రద్దీ, ప్రజల ఆనందం అన్నీ కలిసి పట్టణాన్ని ఒక పెద్ద నగరంగా మార్చాయి. సూర్యాపేట పట్టణంలో ప్రతీ వీధి జనంతో కిటకిటలాడుతుండటం కళ్ళకు కట్టినట్టుగా అనిపించింది. ప్రజలు తమ కుటుంబాలతో కలిసి పండగ సామాన్లు కొనుగోలు చేయడం కోసం భారీగా దుకాణాలకు చేరుకున్నారు. ముఖ్యంగా పాత బజార్, కొత్త బజార్, జ్యువెలరీ మార్కెట్, పెద్ద మార్కెట్ ప్రాంతాల్లో మునుపెన్నడూ లేని విధంగా ఈసారి రద్దీ కనిపించింది. పండగకు అవసరమైన వస్తువుల నుండి, సంప్రదాయ బట్టలు, బంగారు ఆభరణాలు, పూజ సామాన్లు ఇలా అన్ని రకాల వ్యాపారాలు లాభం పొందుతూ ఊపుమీద కనిపించాయి. వీధుల్లో కనిపించిన జనసంద్రం చూసి ఇదేమైనా హైదరాబాద్ లాంటి మహానగరమా అన్న సందేహం కలిగేలా ఉంది.

దసరా ఆఫర్లతో దుకాణాల సందడి..

దుకాణదారులు పండుగ సీజన్‌ను మరింత ఘనంగా చేసేందుకు విస్తృతంగా తగ్గింపు ఆఫర్లను ప్రకటించారు. ఈ ఆఫర్ల ప్రభావంతో ప్రజలు మరింత ఉత్సాహంగా కొనుగోళ్లలో ఇరువైపులా లైన్లో నిలబడి ఉన్నారు. మరోవైపు వస్త్ర దుకాణాలు,నగల దుకాణాల్లో రత్నాలు, బంగారు, వెండి ఆభరణాలు కొనుగోలు చేసేవారు ఎలక్ట్రానిక్ గూడ్స్ షాపులు కూడా అదే తరహాలో రద్దీగా ఉన్నాయి.

భారీగా పెరిగిన బిజినెస్..

దసరా పండుగ నేపథ్యంలో ఈ ఏడాది సూర్యాపేటలో వ్యాపారులు గతంలో ఎన్నడూ లేని రీతిలో పండుగ సీజన్‌కి సిద్ధమయ్యారు. పండగ ముందు రోజుల్లోనే భారీగా కొనుగోళ్లు జరగడంతో, ప్రజలు తమ ఇంట్లో దసరా ఉత్సవాలను ఆనందంగా జరుపుకునేందుకు సిద్ధం అయ్యారు. బట్టలు, బంగారం, పూజ సామగ్రి, గృహోపకరణాలు అన్ని రంగాల్లోనూ వాణిజ్యం కొత్త శిఖరాలు అధిరోహించింది.

సూర్యాపేట గత కొన్ని రోజులుగా.. ప్రజల రద్దీతో మహానగరం హైదరాబాద్‌ను తలపించేలా మారిపోయింది. జనసందోహం, ట్రాఫిక్ విపరీతంగా పెరిగిపోయింది. పండుగ రద్దీతో పాటు అందరి ముఖాల్లో కనిపిస్తున్న ఆనందం, పండుగ సంబురాలు చూసినప్పుడు పట్టణ ప్రజలకు సూర్యాపేట హైదరాబాద్‌గా అనుభూతి కలిగిందంటే అతిశయోక్తి కాదు.

'జిల్లా ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు'

నవతెలంగాణ-సూర్యాపేట

రాష్ట్ర మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో జిల్లా ప్రజలందరికీ విజయదశమి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. దుర్గామాత ఆశీస్సులు జిల్లా ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు. అమ్మవారి ఆశీస్సులు ప్రజలకు ఎల్లవేళ ఉండాలని ప్రజలందరూ సుఖశాంతులతో, పాడిపంటలతో ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకుంటూ విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు.

తుంగతుర్తి అభివృద్ధి సాధన సమితి సభ్యుల ముందస్తు అరెస్టు

నవతెలంగాణ-తుంగతుర్తి



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ తిరుమలగిరిలో శంకుస్థాపన సందర్భంగా ముందస్తుగా తుంగతుర్తి మండల కేంద్రంలో శుక్రవారం తుంగతుర్తి అభివృద్ధి సాధన సమితి సభ్యులను అరెస్టు చేశారు. తిరుమలగిరిలో జరిగే ఇంటిగ్రేటెడ్ స్కూల్ శంకుస్థాపన కార్యక్రమాన్ని అడ్డుకుంటారనే ఉద్దేశంతో తెల్లవారుజామున పోలీసులు వారిని ముందస్తు అరెస్ట్ చేసి స్థానిక పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా తుంగతుర్తి అభివృద్ధి సాధన సమితి సభ్యుడు తడకమళ్ళ రవికుమార్ మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే మందుల సామెల్ ఆదేశాల మేరకే మమ్మల్ని అరెస్ట్ చేశారని ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కు ప్రతి ఒక్కరికి ఉంటుందని ఇలాంటి అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నామని పేర్కొన్నారు. అక్రమ అరెస్టులు భయపడేది లేదని నేడు తొండ తిరుమలగిరిలో నిర్వహించే శంకుస్థాపన కార్యక్రమాన్ని బేషరతుగా నిలిపివేయాలని డిమాండ్ చేశారు. అనంతరం వారిని సాయంత్రం వదిలిపెట్టారు.అరెస్టు అయిన వారిలో గునిగంటి సంతోష్, బొంకురి మల్లేష్, కొండగడుపుల వెంకటేశ్, ఉప్పుల నాగమల్లు, బొజ్జ సాయి కిరణ్, తడకమళ్ల మల్లికార్జున్, తడకమళ్ల అనిల్, పడపాటి మధు, చింతకుంట్ల సురేశ్, సుధాకర్, నాగరాజు తదితరులు ఉన్నారు.

విద్యార్థి ఉద్యమాల దిక్సూచి పీడీఎస్‌యూ

నవతెలంగాణ-నూతనకల్



విద్యార్థి ఉద్యమాల దిక్సూచి పీడీఎస్‌యూ అని ఆ సంఘం పూర్వ, ప్రస్తుత విద్యార్థి నేతలు ముప్పాని సుదర్శన్ రెడ్డి సాబాది వెంకట్ రెడ్డిలు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో గునిగంటి సత్యనారాయణ విజ్ఞాన కేంద్రంలో పిల్లి వీరన్న అధ్యక్షతన నిర్వహించిన పీడీఎస్‌యూ పూర్వ విద్యార్థుల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ విద్యార్థి సంఘం ఆవిర్భావించిన నాటి నుంచి నేటి వరకు శాస్త్రీయ విద్యాసాధనగా, సమానత్వ నూతన సమాజం లక్ష్యంగా అసమాన్య పోరాటాలు నిర్వహించిందని అన్నారు,ఈనెల 24న ఓయూ క్యాంపస్ లో జరిగే అర్థ శతాబ్ద ఉత్సవాలను జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ పి డి ఎస్ యు నాయకులు గంట నాగయ్య, కూనుకుంట్ల సైదులు,పెద్దింటి రంగారెడ్డి, దేశోజు మధు, సుంకిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,పంతం యాకయ్య, మున్నా అశోక్, లింగారెడ్డి, భూపాల్ రెడ్డి, కార్తీక్, వెంకటేష్, శేఖర్, ప్రస్తుత పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షులు గడ్డం శ్యామ్, రాష్ట్ర నాయకులు శ్రీను, గడ్డం గౌతం పాల్గొన్నారు.

గ్రామపంచాయతీ సిబ్బందికి బట్టలు, చీరలు పంపిణీ

నవతెలంగాణ-రాజపేట

రాజపేట మండలకేంద్రంలోని గ్రామపంచాయతీ సిబ్బందికి కాంగ్రెస్ నాయకులు, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు గౌటే లక్ష్మణ్ శుక్రవారం బట్టలు, చీరలను అందజేసి సత్కరించారు.ఈ సందర్భంగా గౌటే లక్ష్మణ్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ సిబ్బంది సేవలు వెలకట్టలేనిదన్నారు.ఆరోగ్యాన్ని సైతం ఫణంగా పెట్టి గ్రామంలో పారిశుద్ధ్యం పనులు చేస్తూ ప్రజలు అనారోగ్యం బారిన పడకుండా, గ్రామం పరిశుభ్రంగా ఉండే విధంగా నిత్యం శ్రమిస్తూ ఎనలేని సేవలు చేస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గౌటె లక్ష్మణ్ పద్మ దంపతులు మిత్రులు తాజా మాజీ సర్పంచ్ ఆడెపు ఈశ్వరమ్మ, శ్రీశైలం దంపతులు, పూసరాజు, వరిమడ్ల కనకయ్య, గౌటె ప్రశాంత్ గౌటె కృష్ణ, గౌటె సతీష్ , గౌటె అరుణ్, చెరుకు శివ,, పుల్లంగారి వంశీ, గొల్లపల్లి సాయి, గ్రామపంచాయతీ సిబ్బంది, రాము గళ్ళ మల్లేష్, సగ్గు యాదగిరి,కోయ కనకయ్య, కుడుదుల నాగరాజు,గద్ద లక్ష్మీనారాయణ,తాళ్లపల్లి సత్తయ్య, సిరిపంగచంద్రమ్మ కోయ లక్ష్మీ దానమ్మ, కోయ రేణుక,కోయ చిత్తారమ్మ, పెద్దల వరలక్ష్మీ, పెద్దల రవి, మెరుగు ఆనందం పాల్గొన్నారు.

పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా వేముల రంజిత్ నియామకం పట్ల హర్షం

నవతెలంగాణ-శాలిగౌరారం

స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా నియమిస్తూ ప్రభుత్వం జారీ చేసింది. శాలిగౌరారం మండలం ఊట్కూరు గ్రామానికి చెందిన వేముల రంజిత్ నియామకం పట్ల కాంగ్రెస్ జిల్లా నాయకులు షేక్ జహంగీర్ హర్షం శుక్రవారం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ వేములరంజిత్ చిన్న నాటి నుండే సమాజానికి మంచి చేయాలని ఆరాటపడుతూ ఉండేవాడని, రంజిత్ నియామకం పట్ల, బంధువులు,ఊట్కూరు గ్రామ ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

డ్రగ్స్, సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన ఉండాలి



సూర్యాపేట రూరల్ సీఐ సురేందర్ రెడ్డి

నవతెలంగాణ-చివ్వెంల

సైబర్ నేరాలపై, గంజాయి, డ్రగ్స్ మత్తు మందులు, రోడ్డు ప్రమాదాలపై ప్రజలకు అవగాహన ఉండాలని సూర్యాపేట రూరల్ సీఐ సురేందర్ రెడ్డి, ఎస్సై వెంకట్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని చందుపట్లలో సైబర్ నేరాలపై పోలీసు కళాబృందంతో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. సీఐ సురేందర్ రెడ్డి మాట్లాడుతూ జిల్లా ఎస్పి సన్ ప్రీత్ సింగ్ అధ్వర్యంలో రోడ్డు ప్రమాదాలపై, సైబర్ నేరాలపై, గంజాయి డ్రగ్స్ మత్తు మందులు, గుట్కాపై పటిష్టంగా పనిచేస్తున్నామని తెలిపారు. ప్రతి గ్రామంలో, స్కూల్లో, కళాశాలలో చదువుకునే విద్యార్థులు, యువతి యువకులు ఇంటర్నెట్‌ను సద్వినియోగం చేసుకోవాలని, సైబర్ మోసగాళ్ళ వల్ల మోసాలకు గురి కావద్దన్నారు. మెసేజ్ లలో వచ్చే బ్లూ లింక్ అనుసరించి వ్యక్తిగత వివరాలు నమోదు చేయవద్దని అన్నారు. సైబర్ మోసాలపై 1930 టోల్ ఫ్రీ నంబర్ కు పిర్యాదు చేయాలని అన్నారు. గంజాయి మత్తుమందులకు సంబంధించిన సమాచారం ఎవరికైనా తెలిస్తే తప్పకుండా పోలీస్ వారికి సమాచారం ఇవ్వాలని తెలియజేశారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాన్ని నడపవద్దు ట్రాఫిక్ రూల్స్ ను అతిక్రమించొద్దన్నారు. అనంతరం పోలీసు కళబృందం వారు సాంస్కృతిక, పాటలతో ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్సై సుధాకర్ రెడ్డి, సిబ్బంది శ్రీనివాస్, కళాబృందం ఇంచార్జ్ యల్లయ్య, గోపయ్య, గురులింగం, క్రిష్ణ, చారి, నాగార్జున గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

సన్నగిల్లిన దసరా సంబురాలు.. వెలవెలబోతున్న మార్కెట్

నవతెలంగాణ-ఆలేరుటౌన్



విజయదశమి , దసరా పండగ అంటే తెలంగాణ ప్రజలకు , అతి ముఖ్యమైన పండగ ,విజయదశమి వస్తుందంటేనే నెల 15 రోజుల నుండి ఏర్పాట్లు చేసుకునే ఆనవాయితీ ప్రతి కుటుంబానికి గతంలో ఉండేది. బట్టలు ముందుగానే కొనుగోలు చేసి దర్జీలకు నెల 15 రోజుల ముందే బట్టలు కొట్టమని కొలత ఇచ్చేవారు. నేడు ఆ పరిస్థితికి పూర్తిగా భిన్నంగా ఉందని దర్జీలు చెబుతున్నారు. గతంలో పోలిస్తే ఆలేరు మార్కెట్ దసరా పండుగ సందర్భంగా పెద్దగా గిరాకీలు ఏమీ లేవని, కిరాణా వస్త్ర దుకాణలా సముదాయాల యజమానులు వాపోతున్నారు. గిరాకీ లేమీ తోపాటు, నేడు దాని స్థానంలో రెడీమేడ్ దుస్తులు రావడంతో దర్జీల గిరాకీ తగ్గిందని చెబుతున్నారు. ఆలేరు పరిసర ప్రాంతం పూర్తిగా వ్యవసాయ ఆధారిత ప్రాంతం కావడంతో ఒకవైపు వరిచేలా కోతలు, వైపు పత్తి చేలు ఇప్పుడిప్పుడే పత్తి తీస్తుండగా, ఆర్థిక లావాదేవీలు, సరిగా జరగక వివిధ రకాల వస్తువులు కొత్త బట్టలు కిరాణా సామాను సంబంధించి కొనుగోలు శాతం తగ్గిందని విశ్లేషకులు భావిస్తున్నారు. పట్టణంలో పండగ వాతావరణం అంతంతమాత్రగానే కనిపిస్తుందని పలువురు చర్చించుకుంటున్నారు. మద్యం షాపుల వద్ద, మరియు చికెన్, మటన్ మార్కెట్ల వద్ద మామూలుగానే అమ్మకాలు ఉన్నాయని షాప్ల నిర్వాహకులు చెబుతున్నారు.

ముగిసిన వట్టిమర్తి ప్రీమియర్ క్రికెట్ పోటీలు

నవతెలంగాణ-చిట్యాల

చిట్యాల మండలంలోని వట్టిమర్తి గ్రామంలో మూడు రోజులుగా అత్యంత ప్రతిష్టాత్మకంగా జరిగిన వట్టిమర్తి ప్రీమియర్ లీగ్ సీజన్ 2క్రికెట్ పోటీలు ఉత్సాహభరిత వాతావరణంలోశుక్రవారం ముగిశాయి. నర్రా వేణుగోపాల్ రెడ్డి(చెన్నై సూపర్ కింగ్స్) వర్సెస్ మేడి రమేష్ (రాయల్ చాలెంజర్స్ బెంగళూరు) జట్లు ఫైనల్స్ లో హెూరాహెూరీ గా తలపడ్డాయి. అత్యంత ఉత్కంఠభరితంగా సాగిన ఫైనల్స్లో మేడి రమేష్ టీం విజయం సాధించింది. విజేతలను తోటి క్రీడాకారులు అభినందించారు. విజేతలకు పాఠశాల పూర్వ ఉపాధ్యాయులు కె. రాఫెల్, మాజీ సర్పంచ్ బుర్రి రవీందర్ రెడ్డి బహుమతులు ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో నర్రా కిషోర్‌రెడ్డి, బూరుగు సైదులు, అంతటి మహేష్,సాగర్ల నరేష్,జాల సత్యనారాయణ,చింతపల్లి వెంకన్న,మేడి హరికృష్ణ, నర్రా భిక్షంరెడ్డి, మేడి శ్రీను,వీరస్వామి,దూదిగామ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గ ప్రజలు సుఖశాంతులతో జీవించాలి



నవతెలంగాణ-ఆలేరుటౌన్

నియోజకవర్గ ప్రజలు సుఖశాంతులతో, సంపూర్ణ ఆయుఃఎల్,ఆరోగ్యంతో జీవించాలని ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. ఆలేరు మండల కేంద్రంలో గురువారం రాత్రి క్రాంతినగర్ వద్ద నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా, శ్రీ కనకదుర్గాదేవి మండపం వద్ద ముఖ్యఅతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ కనకదుర్గాదేవి మాలదారులు కుందేనాచందు,సాగర్,స్థానికులు కే.సాగర్‌రెడ్డి, బీజన భాస్కర్, నరసింహులు, రాజు, శ్రీ కనకదుర్గాదేవి మాలదారులు, భక్తుల అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

బంగారు ముక్కు పుడక సమర్పణ

నవతెలంగాణ-పెన్‌పహాడ్

దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా తొమ్మిదవ రోజు దుర్గామాత మండలంలోని అన్ని గ్రామాల్లో ఏర్పాటు చేసిన మండలపాల వద్ద ఘనంగా పూజలు అందుకుంది. ఈ సందర్భంగా మండలంలోని లింగాల కనకదుర్గ దేవాలయంలో ఆలయ చైర్మన్ కేసిరెడ్డి కోటిరెడ్డి ఆధ్వర్యంలో దుర్గామాత విగ్రహం వద్ద వేద పండితులు ఇరువంటి సత్యనారాయణశర్మ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సూర్యాపేటకు చెందిన శ్రీ సాయి సంతోషి జువెలర్స్ యజమాని తెడ్ల కిషోర్ - ఉమామహేశ్వరి దంపతులు రూ.15 వేల విలువ గల బంగారు ముక్కుపుడక శుక్రవారం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ వైస్ చైర్మన్ నల్లపు వెంకటేశ్వర్లు, కార్యదర్శి మామిడి అరవింద్, సలహాదారులు మామిడి శ్రీనివాస్, కోశాధికారి ఏసురాజు, దుర్గయ్య, మాలధార స్వాములు, మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE VII ADDL. JUNIOR CIVIL JUDGE, RANGA REDDY DISTRICT AT HAYATH NAGAR
I.A.NO. 709 OF 2021
IN
O.S.NO. 319 OF 2021

BETWEEN:
S.Jangaiah and another ...Petitioners/Plaintiffs
And
A Krishna Reddy and others ...Respondents/Defendants

To,
Veeramalla Yadaiah, s/o V. Lachaiah, R/o H.No. 5-15, Survail Village, Narayanapur Mandal, Nalgonda District. ...Respondent No.2/ Defendant No.2

Please take notice that the above named Plaintiffs filed the above petition seeking Temporary Injunction Orders restraining the Respondent No.6/ Defendant No.6 from interfering with the peaceful possession and enjoyment over the suit schedule property in favour of third parties in respect of suit schedule property against you and others and the same is posted to **22-10-2024** at 10.30 a.m. before the above said Hon'ble Court for your appearance. You are required to appear in the above case on the above said date and time before the above said Hon'ble Court. If you failed to appear in the above case on the above said date and time, the matter will be decided on merits in your absence.

//BY ORDER OF THE COURT//
M/s. DEEKONDA RAVINDER ADVOCATES
Flat No.104, Ist Floor, Lorven Complex Chaitanyapuri, DSNR. Hyderabad-60.

IN THE COURT OF THE FAMILY COURT CUM III ADDL. DISTRICT AND SESSIONS JUDGE: AT NALGONDA
E.P. No. 26 OF 2022
IN
ARB No. 53 OF 2020

Between:
M/s Shriram Finance Limited, Nalgonda Branch. ...DHR
AND
Mr. Gade Srinivas Reddy, S/o Bhiksham Reddy, Age: 45 Years, Occ: Business, R/o H.No.7-8-49/2, Sri Nagar Colony, Panagal Road, Nalgonda Town-508001. ...JDR No.01

పైన పేర్కొనబడిన ఇ.పి.లో మీరు జె.డి.ఆర్. నం.01గా ఉన్నారు. మీ నుండి డబ్బులు రాబట్టుటకై డి.హెచ్.ఆర్. కంపెనీ వారు అమలు దరఖాస్తు (ఇ.పి.) వేసి ఉన్నారు. సదరు కేసులో ఎన్నిసార్లు కోర్టు ద్వారా నోటీసులు పంపినను మీకు ముట్టుట లేదు. కావున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా! ఇట్టి కేసు వాయిదా తేది: **23-10-2024** నాడు కలదు. కావున మీరు ఈ తేదీలోపు గాని అదే రోజు గాని మీరు గాని మీ తరఫున వకీలు ద్వారా గాని పై కోర్టులో ఉదయం గం. 10-30 ని.లకు హాజరై మీ యొక్క అక్షేపణలు తెలుపుకోగలరు, లేనిచో ఇట్టి కేసు మీ యొక్క పరోక్షంలో తీర్మానించబడును అని తెలియజేస్తున్నాము.

(కోర్టు వారి అనుమతితో)
మేరెడ్డి నర్సింహారెడ్డి, న్యాయవాది,
నల్లగొండ పట్టణం, నల్లగొండ జిల్లా.
స్థలం: నల్లగొండ, తేది: **12-10-2024**

IN THE COURT OF THE FAMILY COURT CUM III ADDL. DISTRICT AND SESSIONS JUDGE: AT NALGONDA
E.P. No. 14 OF 2024
IN
ARB No. 285 OF 2014

Between:
M/s Shriram Finance Limited, Nalgonda Branch. ...DHR
AND
Mr. Komati Reddy Naveen Kumar Reddy, Sahadeva Reddy (Late), R/o H.No.4-1-335, Abbasiya Colony, Nalgonda Town, Nalgonda District-508001. ...JDR No.05

పైన పేర్కొనబడిన ఇ.పి.లో మీరు జె.డి.ఆర్. నం.05గా ఉన్నారు. మీ నుండి డబ్బులు రాబట్టుటకై డి.హెచ్.ఆర్. కంపెనీ వారు అమలు దరఖాస్తు (ఇ.పి.) వేసి ఉన్నారు. సదరు కేసులో ఎన్నిసార్లు కోర్టు ద్వారా నోటీసులు పంపినను మీకు ముట్టుట లేదు. కావున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా! ఇట్టి కేసు వాయిదా తేది: **23-10-2024** నాడు కలదు. కావున మీరు ఈ తేదీలోపు గాని అదే రోజు గాని మీరు గాని మీ తరఫున వకీలు ద్వారా గాని పై కోర్టులో ఉదయం గం. 10-30 ని.లకు హాజరై మీ యొక్క అక్షేపణలు తెలుపుకోగలరు, లేనిచో ఇట్టి కేసు మీ యొక్క పరోక్షంలో తీర్మానించబడును అని తెలియజేస్తున్నాము.

(కోర్టు వారి అనుమతితో)
మేరెడ్డి నర్సింహారెడ్డి, న్యాయవాది,
నల్లగొండ పట్టణం, నల్లగొండ జిల్లా.
స్థలం: నల్లగొండ, తేది: **12-10-2024**

IN THE COURT OF THE I ADDL. DISTRICT COURT JUDGE: AT NALGONDA
E.P. No. 240 OF 2022
IN
ARB No. 62 OF 2021

Between:
M/s Shriram Finance Limited, Nalgonda-II Branch. ...DHR
AND
Mr. Chinthapally Nagesh, S/o Sathaiah, Age: 31 Years, Occ: Business, R/o H.No.9-101, Santosh Nagar, Chityala, Nalgonda-508114, Cell: 9010339120. ...JDR No.01

పైన పేర్కొనబడిన ఇ.పి.లో మీరు జె.డి.ఆర్. నం.01గా ఉన్నారు. మీ నుండి డబ్బులు రాబట్టుటకై డి.హెచ్.ఆర్. కంపెనీ వారు అమలు దరఖాస్తు (ఇ.పి.) వేసి ఉన్నారు. సదరు కేసులో ఎన్నిసార్లు కోర్టు ద్వారా నోటీసులు పంపినను మీకు ముట్టుట లేదు. కావున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా! ఇట్టి కేసు వాయిదా తేది: **18-10-2024** నాడు కలదు. కావున మీరు ఈ తేదీలోపు గాని అదే రోజు గాని మీరు గాని మీ తరఫున వకీలు ద్వారా గాని పై కోర్టులో ఉదయం గం. 10-30 ని.లకు హాజరై మీ యొక్క అక్షేపణలు తెలుపుకోగలరు, లేనిచో ఇట్టి కేసు మీ యొక్క పరోక్షంలో తీర్మానించబడును అని తెలియజేస్తున్నాము.

(కోర్టు వారి అనుమతితో)
మేరెడ్డి నర్సింహారెడ్డి, న్యాయవాది,
నల్లగొండ పట్టణం, నల్లగొండ జిల్లా.
స్థలం: నల్లగొండ, తేది: **12-10-2024**

IN THE COURT OF THE I ADDL. DISTRICT COURT JUDGE: AT NALGONDA
E.P. No. 142/2023
IN
ARB No. 973/2021

Between:
M/s Shriram Finance Limited, Miryalaguda Branch ...DHR
AND
Mrs. A.Sugunamma, W/o Shambulingam (Late), Age: 58 Years, R/o H.No.4-10-1549, Flat No.203, Sri Sai Homes, Srinagar Colony, DVK Road, Nalgonda-508001. ...JDR No.2

పైన పేర్కొనబడిన ఇ.పి.లో మీరు జె.డి.ఆర్. నం.02గా ఉన్నారు. మీ నుండి డబ్బులు రాబట్టుటకై డి.హెచ్.ఆర్. కంపెనీ వారు అమలు దరఖాస్తు (ఇ.పి.) వేసి ఉన్నారు. సదరు కేసులో ఎన్నిసార్లు కోర్టు ద్వారా నోటీసులు పంపినను మీకు ముట్టుట లేదు. కావున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా! ఇట్టి కేసు వాయిదా తేది: **21-10-2024** నాడు కలదు. కావున మీరు ఈ తేదీలోపు గాని అదే రోజు గాని మీరు గాని మీ తరఫున వకీలు ద్వారా గాని పై కోర్టులో ఉదయం గం. 10-30 ని.లకు హాజరై మీ యొక్క అక్షేపణలు తెలుపుకోగలరు, లేనిచో ఇట్టి కేసు మీ యొక్క పరోక్షంలో తీర్మానించబడును అని తెలియజేస్తున్నాము.

(కోర్టు వారి అనుమతితో)
మేరెడ్డి నర్సింహారెడ్డి, న్యాయవాది,
నల్లగొండ పట్టణం, నల్లగొండ జిల్లా.
స్థలం: నల్లగొండ, తేది: **12-10-2024**

IN THE COURT OF THE HON'BLE VII ADDL, JUNIOR CIVIL JUDGE, RANGA REDDY DISTRICT. AT : HAYATH NAGAR
O.S.No. 319 of 2021

BETWEEN:
S.Jangaiah and another ..Plaintiffs
And
A Krishna Reddy and others ...Defendants

To,
Veeramalla Yadaiah, s/o V. Lachaiah, R/o H.No. 5-15, Survail Village, Narayanapur Mandal, Nalgonda District. ...Defendant No.2

Please take notice that the above named Plaintiffs filed the above suit seeking Declaration to declare the Registered documents as null and void and not binding on the Plaintiffs and also for Perpetual Injunction in respect of the suit schedule property against you and others and the same is posted to **22-10-2024** at 10.30 a.m. before the above said Hon'ble Court for your appearance. You are required to appear in the above case on the above said date and time before the above said Hon'ble Court. If you failed to appear in the above case on the above said date and time, the matter will be decided on merits in your absence.

SCHEDULE OF PROPERTY

All that piece and parcel of the open land bearing Plot No.38 (West Part), admeasuring 111.66 sq. Yards or its equivalent to 93.347 sq. mtrs, in Sy.No. 201, situated at Bagh Hayath Nagar Village, Hayath Nagar Revenue Mandal, Ranga Reddy District, under ward No.4, Block No. 9 of GHMC, Hayath Nagar Circle and bounded by:-**NORTH**:: Existing Road.**SOUTH**::Plot No.39
EAST:: Plot No.38 (Eastern Part)
WEST ::Plot No.37

//BY ORDER OF THE COURT//
M/s. DEEKONDA RAVINDER ADVOCATES
Flat No.104, Ist Floor, Lorven Complex Chaitanyapuri, DSNR, Hyderabad - 60.

IN THE COURT OF THE HON'BLE VII ADDL, JUNIOR CIVIL JUDGE, RANGA REDDY DISTRICT. AT : HAYATH NAGAR
O.S.No. 318 of 2021

BETWEEN:
S.Jangaiah and another ..Plaintiffs
And
A Krishna Reddy and others ...Defendants

To,
Veeramalla Yadaiah, s/o V. Lachaiah, R/o H.No. 5-15, Survail Village, Narayanapur Mandal, Nalgonda District. ...Defendant No.2

Please take notice that the above named Plaintiffs filed the above suit seeking Declaration to declare the Registered documents as null and void and not binding on the Plaintiffs and also for Perpetual Injunction in respect of the suit schedule property against you and others and the same is posted to **22-10-2024** at 10.30 a.m. before the above said Hon'ble Court for your appearance. You are required to appear in the above case on the above said date and time before the above said Hon'ble Court. If you failed to appear in the above case on the above said date and time, the matter will be decided on merits in your absence.

SCHEDULE OF PROPERTY

All that piece and parcel of the open land bearing Plot No.38 (West Part), admeasuring 111.66 sq. Yards or its equivalent to 93.347 sq. mtrs, in Sy.No. 201, situated at Bagh Hayath Nagar Village, Hayath Nagar Revenue Mandal, Ranga Reddy District, under ward No.4, Block No. 9 of GHMC, Hayath Nagar Circle and bounded by:-**NORTH**:: Existing Road.**SOUTH**::Plot No.39
EAST:: Plot No.38 (Eastern Part)
WEST ::Plot No.37

//BY ORDER OF THE COURT//
M/s. DEEKONDA RAVINDER ADVOCATES
Flat No.104, Ist Floor, Lorven Complex Chaitanyapuri, DSNR, Hyderabad - 60.

BEFORE THE CHIT ARBITRATOR/ DEPUTY REGISTRAR OF CHITS.AT : KHAMMAM
DISPUTE NO. 359 OF 2021

M/s. Kapil Chits (Kosta) Private Limited, H.NO.11-5-7/3/1, 2nd Floor, Wyra Road Z.P.Center, Khammam Town & District, Represented by its Foreman, G.Raju S/o Kumara Swamy, .Age: 35 Years, Occ: Foreman Of above, ...DISPUTANT
VERSUS
Mr. Tejavath Ravindar, & 3 Others
To,
Opponent No.3. Moguluri Ramesh, S/O. Narayana, Age: 48 years, OCC: Police Constable-1077, Nelakondapalli R/O .H.No.15-172, Srinagar Colony, Huzurnagar, Suryapeta District. ....OPPONENTS

Whereas the disputant file the above Arbitration/ Dispute for the recovery of the money of Rs. 25,253/- against you and others and where as the above Arbitration/Dispute is posted to **12-11-2024** for your appearance.
Take Notice that in default of your appearance in person before the Deputy Registrar of Chits/ Arbitrator, Khammam on the above said date at 11:30 AM the matter will be determined setting you exparte.

Chit Arbitrator,
Deputy Registrar of Chits,
Khammam.

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE AT : ACHAMPET
O.S. No. 55 OF 2023

Between:
Smt Paspula Rukunamma W/o Laxmaiah Age about: 61 years, Occ: Household, R/o Lingal Village and Mandal, Nagarkurnool District. ...Plaintiff
AND
1. Gopishetty Jaganatham S/o Late Pentaiah, Age about: 70 years, Occ: Labour,
2. M. Krishnamma W/o Ganesh D/o Pentaiah, Age about: 66 years, Occ: House wife, R/o ARP Camp, Nizamabad.
3. Gopishetty Venkataiah S/o Late Pentaiah, age about: 57 years, Occ: Govt. Teacher,
4. Smt. Amruthamma W/o Late G. Swamy, Age about 52 years, Occ: Housewife.
5. Gopishetty Yugandhar S/o Late G. Swamy Age about: 36 years, Occ: Business.
6. Gopishetty Sudhakar 5/o Late G. Swamy Age about: 33 years, Occ: Business.
7. Smt. Suvarna W/o Vijay D/o Late G. Swamy Age about: 31 years, Occ: Household.
8. Smt. Deepa W/o Raju Do Late G. Swamy Age about: 29 years, Occ: Household.
9. Kandula Janakiram Reddy S/o Late Pulla Reddy, Age about: 49 years, Occ: Business.
10. Kandula Laxma Reddy S/o Late Pulla Reddy, Age about 45 years. Occ: Business.
11. Smt. Meena Kumari D/o Pulla Reddy, age about: 31 years, Occ; Household. Defendant No. 9 to 11 are R/o Kodada Village & Mandal, Suryapet Dist.
12. Padige Hussain S/o Muthyalu, age about: 43 years, Occ: Farmar. Respondent Nos. 1, 3 to 8 and 12 are R/o Lingal Village and Mandal, Nagarkurnool District.
...DEFENDANT No. 1 to 12

Take notice that the above case has filed by our client, came up for filing counter/ written statement on 18-10-2024. The court has directed the petitioner's counsel to take out notice through paper publication. Defendant Nos. 9 to 11 are hereby informed that the above case would come up for hearing on **18-10-2024.**
Take notice in case of default, the petition filed will be heard and determined in your absence.

BY ORDER OF THE COURT
Sd/-
Sri. Srinivas Gopisetty & Associates Advocates & Legal Consultants
Off: #9-3-33/34, Ground Floor, Abdul Razak Street, Rezimental Bazaar, Secunderabad - 25

IN THE COURT OF THE HON'BLE VII ADDL. JUNIOR CIVIL JUDGE, RANGA REDDY DISTRICT AT HAYATH NAGAR
I.A.NO. 705 OF 2021
IN
O.S.NO. 318 OF 2021

BETWEEN:
S.Jangaiah and another ...Petitioners/Plaintiffs
And
A Krishna Reddy and others ...Respondents/Defendants

To,
Veeramalla Yadaiah, s/o V. Lachaiah, R/o H.No. 5-15, Survail Village, Narayanapur Mandal, Nalgonda District. ...Respondent No.2/ Defendant No.2

Please take notice that the above named Plaintiffs filed the above petition seeking Temporary Injunction Orders restraing the Respondent No.6/ Defendant No.6 from alienating the suit schedule property in favour of third parties in respect of suit schedule property against you and others and the same is posted to **22-10-2024** at 10.30 a.m. before the above said Hon'ble Court for your appearance. You are required to appear in the above case on the above said date and time before the above said Hon'ble Court. If you failed to appear in the above case on the above said date and time, the matter will be decided on merits in your absence.

//BY ORDER OF THE COURT//
M/s. DEEKONDA RAVINDER ADVOCATES
Flat No.104, Ist Floor, Lorven Complex Chaitanyapuri, DSNR, Hyderabad-60.

IN THE COURT OF THE HON'BLE VII ADDL. JUNIOR CIVIL JUDGE, RANGA REDDY DISTRICT AT HAYATH NAGAR
I.A.NO. 708 OF 2021
IN
O.S.NO. 319 OF 2021

BETWEEN:
S.Jangaiah and another ...Petitioners/Plaintiffs
And
A Krishna Reddy and others ...Respondents/Defendants

To,
Veeramalla Yadaiah, s/o V. Lachaiah, R/o H.No. 5-15, Survail Village, Narayanapur Mandal, Nalgonda District. ...Respondent No.2/ Defendant No.2

Please take notice that the above named Plaintiffs filed the above petition seeking Temporary Injunction Orders restraing the Respondent No.6/ Defendant No.6 from alienating the suit schedule property in favour of third parties in respect of suit schedule property against you and others and the same is posted to **22-10-2024** at 10.30 a.m. before the above said Hon'ble Court for your appearance. You are required to appear in the above case on the above said date and time before the above said Hon'ble Court. If you failed to appear in the above case on the above said date and time, the matter will be decided on merits in your absence.

//BY ORDER OF THE COURT//
M/s. DEEKONDA RAVINDER ADVOCATES
Flat No.104, Ist Floor, Lorven Complex Chaitanyapuri, DSNR, Hyderabad-60.

IN THE COURT OF THE HON'BLE VII ADDL. JUNIOR CIVIL JUDGE, RANGA REDDY DISTRICT AT HAYATH NAGAR
I.A.NO. 706 OF 2021
IN
O.S.NO. 319 OF 2021

BETWEEN:
S.Jangaiah and another ...Petitioners/Plaintiffs
And
A Krishna Reddy and others ...Respondents/Defendants

To,
Veeramalla Yadaiah, s/o V. Lachaiah, R/o H.No. 5-15, Survail Village, Narayanapur Mandal, Nalgonda District. ...Respondent No.2/ Defendant No.2

Please take notice that the above named Plaintiffs filed the above petition seeking Temporary Injunction Orders restraining the Respondent No.6/ Defendant No.6 from interfering with the peaceful possession and enjoyment over the suit schedule property in favour of third parties in respect of suit schedule property against you and others and the same is posted to **22-10-2024** at 10.30 a.m. before the above said Hon'ble Court for your appearance. You are required to appear in the above case on the above said date and time before the above said Hon'ble Court. If you failed to appear in the above case on the above said date and time, the matter will be decided on merits in your absence.

//BY ORDER OF THE COURT//
M/s. DEEKONDA RAVINDER ADVOCATES
Flat No.104, Ist Floor, Lorven Complex Chaitanyapuri, DSNR. Hyderabad-60.